RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD సంపుటి : 11 సంచిక : 44 శనివారం 20 - 09 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

# తెలంగాణలో కూడా ఓ ట్రంప్ ఉండేవాడు

- ఢిల్లీలో జరిగిన 'బిజినెస్ స్టాండర్డ్స్ యాన్యువల్ ఫోరం' సదస్సులో పాల్గొన్న రేవంత్ రెడ్డి
- కేసీఆర్ ను ట్రంప్ తో పోల్చిన రేవంత్
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలను తీవ్రంగా తప్పుబట్టారు
- ట్రంప్ లాంటి వ్యక్తుల ఆటలు ఎక్కువ రోజులు సాగవని హెచ్చరిక
- ప్రజలు కేసీఆర్ ను ఫామ్ హౌస్ కు పంపారని వ్యాఖ్య
- తెలంగాణ అభివృద్ధికి తమ ప్రభుత్వం వద్ద స్పష్టమైన రూట్‌మ్యాప్ ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు



తెలంగాణలో గతంలో ఒక డొనాల్డ్ ట్రంప్ ఉండేవారని, ఆయన పాలన నచ్చకే ప్రజలు మూకుమ్మడిగా ఓడించి ఫామ్‌హౌస్‌లో కూర్చోబెట్టారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ సీఎం కేసీఆర్‌ను ఉద్దేశించి ఆయన పరోక్షంగా ఈ విమర్శలు చేశారు. ఢిల్లీలో జరిగిన 'బిజినెస్ స్టాండర్డ్స్ - మిగతా 2 లో

# ఒక ఆడబిడ్డపై నలుగురు కలిసి దాడి చేస్తున్నారు!

- కవిత వ్యవహారంపై రేవంత్
- కవిత వ్యవహారమంతా కుటుంబం, ఆస్తి పంపకాల వివాదమేనని వ్యాఖ్య
- కాళేశ్వరం అక్రమాలపై దర్యాప్తును సీబీఐకి ఇవ్వాలని కిషన్ రెడ్డి పదేపదే చెప్పారని వెల్లడి
- స్థానిక సంస్థల ఎన్నికలపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్న రేవంత్ రెడ్డి
- పార్టీ ఫిరాయింపులపై నిర్దిష్ట నియమాలు ఏవీ లేవన్న ముఖ్యమంత్రి రేవంత్



కల్వకుంట్ల కవిత వ్యవహారం, పార్టీ మారిన ఎమ్మెల్యేల అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఢిల్లీలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ, కవిత వ్యవహారం పూర్తిగా కుటుంబం, ఆస్తి పంపకాల వివాదమేనని వ్యాఖ్యానించారు. ఒక ఆడబిడ్డపై నలుగురు కలిసి దాడి చేస్తున్నారని అన్నారు. కుటుంబ వ్యవహారంతో సామాన్య ప్రజలకు ఏం సంబంధమని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబాన్ని ప్రజలు సామాజికంగా బహిష్కరించారని వ్యాఖ్యానించారు. 2014- - మిగతా 2 లో

# బతుకమ్మ, దసరాకు బస్సు ఛార్జీల పెంపు



- తీవ్రంగా స్పందించిన హరీశ్ రావు
- పండగ వేళ ఆర్టీసీ ఛార్జీల పెంపుపై హరీశ్ రావు తీవ్ర విమర్శ
- ప్రత్యేక బస్సుల పేరుతో 50 శాతం అదనపు వసూళ్లు సరికాదన్న హరీశ్
- ప్రయాణికులపై పెను భారం మోపడం దుర్మార్గమని వ్యాఖ్య
- పాత బస్సులకే స్పెషల్ బోర్డులు తగిలించి దోపిడీ చేస్తున్నారని ఆరోపణ
- ఇదేనా కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి అని సూటి ప్రశ్న

# ఏపీలో మారిన దసరా సెలవుల తేదీలు

- మంత్రి లోకేశ్ కీలక ప్రకటన
- ఈ నెల 22 నుంచి అక్టోబర్ 2 వరకు సెలవులు
- ఉపాధ్యాయుల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం నిర్ణయం
- రెండు రోజుల ముందుగానే ప్రారంభం కానున్న సెలవులు
- ఎక్స్ వేదికగా మంత్రి నారా లోకేశ్ ప్రకటన



ఏపీలోని పాఠశాల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఈ ఏడాది దసరా సెలవుల తేదీలలో మార్పు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ కంటే రెండు రోజుల ముందే, అంటే ఈ నెల 22 నుంచే సెలవులు - మిగతా 2 లో

# జూనియర్ ఎన్టీఆర్‌కు స్వల్ప గాయాలు




- హైదరాబాద్‌లో వాణిజ్య యాడ్ షూటింగ్‌లో ఘటన
- ఎన్టీఆర్ ను వెంటనే ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చిన వ్యక్తిగత సిబ్బంది
- రెండు వారాలు విశ్రాంతి!
- ఆందోళన చెందాల్సిన
- పనిలేదంటున్న సన్నిహిత వర్గాలు
- సామాజిక మాధ్యమం వేదికగా
- స్పందిస్తున్న అభిమానులు

# మళ్లీ అఫ్గాన్‌కు అమెరికా ఆర్మీ

- చైనాకు కౌంటర్ ఇచ్చేలా ప్లాన్!
- అఫ్గానిస్థాన్‌లోని బగ్రామ్ వైమానిక స్థావరాన్ని తిరిగి పొందేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు
- "మాజీ అధ్యక్షుడు జో బైడెన్ వైఫల్యం వల్లే అఫ్గానిస్థాన్‌లో అమెరికా సమర్థిత ప్రభుత్వం కూలిపోయింది
- ఆర్థిక, సైనిక రంగాల్లో అమెరికాతో పోటీపడుతున్న చైనాకు సమీపంలో ఉన్నందు వల్ల ఆ ఎయిర్‌బేస్‌కు ఎక్కువ ప్రాధాన్యం ఉందని ట్రంప్ పునరుద్ఘాటించారు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అఫ్గానిస్థాన్‌లోని బగ్రామ్ వైమానిక స్థావరానికి మళ్లీ అమెరికా సైన్యాన్ని పంపే అంశంపై కసరత్తు చేస్తున్నానని ఆయన వెల్లడించారు. అఫ్గాన్ అర సమీపంలోని తమ ప్రత్యర్థి చైనాను కౌంటర్ చేసేందుకే ఈ ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. యూకే పర్యటనను ముగిస్తున్న సందర్భంగా బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్‌తో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈ విషయాన్ని ట్రంప్ వెల్లడించారు. అఫ్గానిస్థాన్‌లోని బగ్రామ్ వైమానిక స్థావరాన్ని తిరిగి పొందేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. దీన్నొక బ్రేకింగ్ న్యూస్‌గా ఆయన అభివర్ణించారు. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర ఎప్పటిలోగా ముగిసే అవకాశం ఉందని విలేకరులు అడిగిన ప్రశ్నకు బదులిస్తూ, ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. తాలిబన్ పాలకులకు అమెరికాతో చాలా పనులు ఉన్నాయని, అందుకే తాము బగ్రామ్ వైమానిక - మిగతా 2 లో



# గత ప్రభుత్వ చేతకాని పాలనలో పోలవరం పనులు రివర్స్

- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- అసెంబ్లీలో సాగునీటి రంగంపై ప్రసంగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- గత ప్రభుత్వ చేతకానితనంతోనే పోలవరం డయాఫ్రం వాల్ దెబ్బతిన్నదని విమర్శ
- 2025 డిసెంబరు నాటికి డయాఫ్రం వాల్ పూర్తి చేసి చూపిస్తామని స్పష్టం
- రాష్ట్రంలోని నదులన్నింటినీ అనుసంధానం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యం
- గత ఐదేళ్లలో సాగునీటిపై అతి తక్కువ ఖర్చు చేశారంటూ గణాంకాలతో విమర్శ
- 738 కిలోమీటర్ల నుంచి నీళ్లిచ్చి కుప్పం ప్రజల రుణం తీర్చుకున్నానన్న సీఎం

ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్ర జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు పూర్తిగా తిరోగమనంలో పయనించిందని, విధ్వంసంతో పరిపాలన ప్రారంభించిన వారు విధ్వంసంతోనే చరిత్రలో నిలిచిపోయారని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శించారు. జగన్ చేతకాని పాలనలో పోలవరం పనులు రివర్స్ అయ్యాయని విమర్శించారు. రాష్ట్రంలో నీటి సమర్థ నిర్వహణపై శాసనసభలో జరిగిన చర్చలో ఆయన ప్రసంగించారు. గత పాలకుల అసమర్థత, అహంకారం వల్లే రూ. 400 కోట్లతో నిర్మించిన పోలవరం డయాఫ్రం వాల్ కొట్టుకుపోయిందని ఆరోపించారు. కాంట్రాక్టర్లను మార్చవద్దని కేంద్ర జలసంఘం సూచించినా పెడచెవిన పెట్టడం వల్లే ఈ దుస్థితి దాపురించిందని అన్నారు. దెబ్బతిన్న డయాఫ్రం వాల్‌ను 2025 డిసెంబరు నాటికి పూర్తి చేసి, పోలవరానికి పూర్వ వైభవం తీసుకొస్తామని చంద్రబాబు సభకు హామీ ఇచ్చారు. సాగునీటి రంగంపై తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని వివరిస్తూ, గత ప్రభుత్వ హయాంలో జరిగిన నిర్లక్ష్యాన్ని గణాంకాలతో సహా ఎత్తిచూపారు. 2014-19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వం ఐదేళ్లలో - మిగతా 2 లో

# ప్లాస్టిక్ నియంత్రణ అందరి బాధ్యత

- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- ప్లాస్టిక్ నియంత్రణపై ప్రజలకు అవగాహన అవసరమన్న పవన్
- పర్యావరణ పరిరక్షణకు నిధులు కూడా చాలా అవసరమని వ్యాఖ్య
- ఫ్లెక్సీలను కూడా నిషేధించాలని, అయితే చాలా మందికి ఉపాధి పోతుందని ఆలోచిస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి పవన్ తెలిపారు
- బయోడీగ్రేడబుల్ ఫ్లెక్సీలను తయారు చేయాలని ప్రజలకు సూచించారు
- తమ శాఖ ద్వారా ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పించేలా మూడు నెలల్లో కార్యాచరణ సిద్ధం చేస్తామన్నారు
- ఎమ్మెల్యే గల్లా మాధవి అసెంబ్లీలో అడిగిన ప్రశ్నకు పవన్ సమాధానం ఇచ్చారు



ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వస్తువులపై నిషేధం ఉన్నా క్షేత్ర స్థాయిలో సరిగా అమలు కావడం లేదని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ప్లాస్టిక్ నిషేధంపై శాసనసభలో జరిగిన చర్చలో పాల్గొన్న పవన్ కీలక అంశాలను ప్రస్తావించారు. ప్లాస్టిక్ వ్యర్థాలతో పర్యావరణానికి జరుగుతున్న నష్టంపై గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి అసెంబ్లీలో అడిగిన ప్రశ్నకు పవన్ సమాధానం ఇచ్చారు. అసెంబ్లీలో కూడా - మిగతా 2 లో

# సంపాదకీయం

## కుదుటపడుతున్న నేపాల్



నేపాల్ త్వరితగతిన గాడినపడటం ఊరటనిస్తోంది. మరో పొరుగుదేశం బంగ్లాదేశ్ గాడితప్పి, ఇంకా కుదురుకోక, అనతికాలంలోనే పక్కలోబల్లెంలాగా తయారైన నేపథ్యంలో నేపాల్ పరిణామాలు ఉపశమనం కలిగిస్తాయి. కేవలం నలభైఎనిమిది గంటల్లో భీతావహమైన ఘట్టాలను చవిచూసిందీ దేశం. పాలకుల అవినీతి, ఆశ్రితపక్షపాతంమీద జనం గుండెలోతుల్లో గూడుకట్టుకొని ఉన్న నిరాశానిస్పృహలు ఒక్కసారిగా ఓ చిన్న నిప్పురవ్వతో రాజుకున్నాయి. దొరికిన మంత్రులను నవతరం తన్నితరిమేసింది, ప్రధాని మాయమై రక్షణస్థావరాల్లో తలదాచుకున్నారు, దేశాధ్యక్షుడు రహస్యప్రదేశాలకు తరలిపోయారు. ఐదుగురు మాజీ ప్రధానుల ఇళ్ళు తగలబడ్డాయి, చివరకు పార్లమెంటు, సుప్రీంకోర్టు భవనాలు సైతం అగ్నికి ఆహుతైనాయి. నాయకుడంటూ లేని ఈ తిరుగుబాటు ఎంతకాలం సాగుతుందో, ఎక్కడకు దారితీస్తుందోనన్న భయం మొదట్లో కలిగినప్పటికీ, తిరగబడిన యువత తాము అనుకున్న లక్ష్యాల సాధన దిశగా త్వరితంగానే అడుగులు వేశారు. నేపాల్ ఇప్పుడు స్వయంప్రక్షాళనతో నవ యువ యుగం వైపు కదులుతోంది. అర్ధరాత్రి కుట్రలతో పౌరప్రభుత్వాలను కూల్చి, ప్రజానాయకులను జైళ్ళలోకి నెట్టి సైన్యం అధికారాన్ని తన్నుకుపోయిన ఉదంతాలు మనచుట్టూనే అనేకం. సైన్యాధ్యక్షులు నియంతలుగా అవతారమెత్తి ప్రజలను హింసించి, ప్రజాస్వామ్యాన్ని పాతరేసిన ఘనచరిత్ర మన ఇరుగుపొరుగులది. ఈ నేపథ్యంలో, అధికారాన్ని కొంతకాలం వెలగబెట్టగలిగే అంతపెద్ద అవకాశం వచ్చికూడా నేపాల్ సైన్యం ప్రజానుకూలంగా వ్యవహరించి దేశాన్ని తిరిగి గాడినపెట్టడం మెచ్చదగినది. నేపాల్ సైన్యాధ్యక్షుడు ఒక చిన్న విడియో సందేశంతో ప్రజలను అభ్యర్థించి, దేశాన్ని నియంత్రణలోకి తేవడం, సైనికాధికారులు ఎక్కడికక్కడ ఉద్యమకారులతో చర్చలు జరిపి కార్యాచరణను నిర్ణయించడం ఆశ్చర్యం కలిగిస్తుంది. చట్టసభలు చట్టుబండలైన స్థితిలో, పౌరప్రభుత్వం, రాజకీయ నాయకులు ఉనికిలో లేని ఉద్రిక్తవేళల్లో సైన్యమే మధ్యవర్తి అయింది, ఆర్మీ కార్యాలయమే చట్టసభగా అవతరించింది. రాజుగారి ఏలుబడినుంచి మావోయిస్టు ఉద్యమం వరకూ ఎన్నడూ ప్రజలపక్షాన లేని సైన్యం, ఇంతటి సంక్షోభంలోనూ నవతరం వైపు నిలబడింది. గతపాలకులు తప్పుకోవడం నుంచి, జెన్ జి గ్రూపుల్లో విభేదాలను చక్కదిద్ది సుశీలా కర్కిని ఎంపిక చేయడం వరకూ ప్రతీదీ సవ్యంగా పూర్తయ్యేట్టు చూసింది. గడ్డుకాలాన్ని గట్టెక్కించినందుకు నేపాల్ యువత సైన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పుకుంది. ఆ నమ్మకాన్ని ఆపద్ధర్మ ప్రధాని కూడా నిలబెట్టుకున్నారు. అతిత్వరలోనే దేశాన్ని తిరిగి ప్రజాస్వామ్యం పట్టాలు ఎక్కించేందుకు వచ్చే మార్చిలో ఎన్నికల నిర్వహణకు సిద్ధపడ్డారు. బంగ్లాదేశ్‌లో గత ఏడాది ?ఆగస్టులో తిరుగుబాటు, మహ్మద్ యూనిస్‌ను విదేశాలనుంచి హడావుడిగా రప్పించి తాత్కాలిక ప్రభుత్వాధినేతగా కూర్చోబెట్టడం, ఆయన ఎంతో నాన్చి ఎట్టకేలకు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఎన్నికలను ప్రకటించడం తెలిసిందే. అవి కూడా సజావుగా సకాలంలో జరుగుతాయన్న నమ్మకం ఇప్పటికీ అక్కడ లేకపోతోంది. హసీనాను గద్దెదించిన తరువాత కూడా మైనారిటీలపైనా, బంగ్లా పితామహుడు ముజిబుర్ రహ్మాన్ ఆస్తులు, పార్టీనేతలపైనా సాగిన దమనకాండ ఆ పోరాట స్ఫూర్తిని పూర్తిగా దెబ్బతీశాయి. హసీనా పార్టీని ఎన్నికల్లో పాల్గొననీయకుండా చేయడం, ఆమె ప్రత్యర్థి ఖలేదాజియాను బలోపేతం చేయడం, మతోన్మాదులను జైళ్ళనుంచి రోడ్లమీదకు వదిలేయడం, బంగ్లా ఆవిర్భావ చరిత్రను పాతరేసి పాకిస్థాన్‌తో అంటకాగడం వంటివి గమనించినప్పుడు నేపాల్ ఎంత ఉన్నతంగా నిలబడిందో అర్థమవుతుంది. బంగ్లాలో దీర్ఘకాలం విధ్వంసం కొనసాగితే, నేపాల్ వెనువెంటనే పరిసరాలను శుభ్రం చేసుకుంది, పరిస్థితిని చక్కదిద్దుకుంది. ఏదో ఆపద్ధర్మంగానో, సలహాదారుగానో కాక, ఆయా రంగాల్లో అనుభవం ఉన్న ముగ్గురు మంత్రులతో ప్రధానిగా ప్రమాణం చేసిన సుశీల దేశాన్ని గాడినపెట్టేపని ఇప్పటికే ఆరంభించారు. అధికారాన్ని దుర్వినియోగం చేసి, ఆస్తులు కూడబెట్టుకున్న నాయకులందరిమీదా యువతరం దండెత్తిన నేపథ్యంలో, వీరి ఆకాంక్షలకు అనుగుణంగా రాజ్యాంగంలో మార్పుచేర్పులు చేపట్టాల్సివుంది. ఓ నలుగురు వ్యక్తులు మారి, అవే విధానాలు కొనసాగితే ఈ ప్రజాగ్రహానికి విలువే లేకుండా పోతుంది కనుక, నవతరం ఆకాంక్షలకు అనుగుణంగా వ్యవస్థల ప్రక్షాళన జరగాల్సి ఉంది.

## ఏపీలో మారిన దసరా సెలవుల తేదీలు

**మొదటిపేజీ తరువాయి** – ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారికంగా ఒక ప్రకటన విడుదల చేశారు. ఉపాధ్యాయుల నుంచి వచ్చిన విజ్ఞప్తి మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి లోకేశ్ తెలిపారు. ఈ విషయాన్ని 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఆయన వెల్లడించారు. "పాఠశాలలకు దసరా సెలవులు ఈ నెల 22 నుంచి ఇవ్వాలని ఉపాధ్యాయులు కోరుతున్నారని టీడీపీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలు నా దృష్టికి తీసుకొచ్చారు. వారి కోరిక మేరకు విద్యా శాఖ అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకున్నాం. ఈ నెల 22 నుంచి అక్టోబర్ 2 వరకూ దసరా పండుగ సెలవులు ఇవ్వాలని నిర్ణయించాం" అని తన ట్వీట్‌లో పేర్కొన్నారు. వాస్తవానికి, విద్యాశాఖ ముందుగా జారీ చేసిన అకడమిక్ క్యాలెండర్ ప్రకారం ఈ నెల 24 నుంచి అక్టోబర్ 2 వరకు దసరా సెలవులు ఉన్నాయి. అయితే, తాజాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అదనంగా రెండు రోజులు సెలవులు లభించనున్నాయి. అక్టోబర్ 3న పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతాయి. ప్రభుత్వ నిర్ణయం పట్ల ఉపాధ్యాయ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.ద

## జూనియర్ ఎన్టీఆర్‌కు స్వల్ప గాయాలు

**మొదటిపేజీ తరువాయి** – టాలీవుడ్ ప్రముఖ నటుడు జూనియర్ ఎన్టీఆర్?కు స్వల్ప గ్గాయాలయ్యాయి . హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ యాడ్ షూటింగ్‌లో పాల్గొనగా చిన్న ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఆయన కాలికి స్వల్ప గాయమైనట్లు సమాచారం. అయితే ప్రస్తుతం ఆయన సురక్షితంగానే ఉన్నారని తెలిసింది. వైద్యుల సూచన మేరకు రెండు వారాలు విశ్రాంతి తీసుకోనున్నారని తెలిసింది. ఈ మేరకు ఆయన కార్యాలయం నుంచి అధికారికంగా ఓ ప్రకటన వచ్చింది.

**ఎన్టీఆర్ కార్యాలయం నుంచి ప్రకటన**

సెప్టెంబర్ 19, 2025 ఈరోజు ఒక యాడ్ షూటింగ్ సమయంలో ఎన్టీఆర్ స్వల్ప గాయానికి గురయ్యారు. వైద్యుల సలహా మేరకు పూర్తి ఆరోగ్యంతో కోలుకోవడానికి ఆయన వచ్చే రెండు వారాల పాటు విశ్రాంతి తీసుకుంటారు. అయన ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉంది. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అందరికీ హామీ ఇస్తున్నాం. అభిమానులు, మీడియా, ప్రజలందరూ ఎలాంటి ఊహాగానాలకు లోనుకాకుండా సహకరించాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాం' అని ఎన్టీఆర్ ఆఫీస్ నుంచి ప్రకటనవచ్చింది. దీంతో అభిమానులు ఊపిరిపీల్చుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నారు.

## బతుకమ్మ, దసరాకు బస్సు ఛార్జీల పెంపు

**మొదటిపేజీ తరువాయి** – తెలంగాణలో పండుగ సీజన్ సమీపిస్తున్న నేపథ్యంలో ఆర్టీసీ బస్సు ఛార్జీల పెంపు ప్రతిపాదనపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ప్రభుత్వాన్ని విమర్శించారు. బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల నుంచి అదనపు ఛార్జీలు వసూలు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధం కావడం సిగ్గుచేటని ఆయన అన్నారు. పండుగలు వస్తే ప్రజలను దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని హరీశ్ రావు ఆరోపించారు. ప్రత్యేక సర్వీసుల పేరుతో పల్లె వెలుగుతో సహా అన్ని బస్సుల్లో 50 శాతం అదనపు ఛార్జీలు వసూలు చేయడం ప్రయాణికులపై పెనుభారం మోపడమేనని ఆయన అన్నారు. ఈ చర్యతో ప్రజల పండుగ సంతోషాన్ని ప్రభుత్వం దూరం చేస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇది పూర్తిగా ప్రజాపీడనే అని పేర్కొన్నారు. అదనంగా కొత్త బస్సులను ఏర్పాటు చేయకుండా రోజూ తిరిగే బస్సులకే 'పండుగ స్పెషల్' అని బోర్డులు తగిలించి ప్రజలను దోచుకోవడం దారుణమని హరీశ్ రావు ఆరోపించారు. పండుగ వేళ ప్రజలకు సంతోషం లేకుండా చేయడమేనా ప్రజా పాలన అంటే అని ఆయన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఇదేనా కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి అని నిలదీశారు. తక్షణమే ఈ ఛార్జీల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.


# ప్లాస్టిక్ నియంత్రణ అందరి బాధ్యత

**మొదటిపేజీ తరువాయి** – సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తి స్థాయిలో కట్టడి చేయలేదన్నారు. ఫ్లెక్సీలను కూడా నిషేధించాలని, అయితే చాలా మందికి ఉపాధి పోతుందని ఆలోచిస్తున్నట్లు తెలిపారు. బయోడీగ్రేడబుల్ ఫ్లెక్సీలను తయారు చేయాలని ప్రజలకు సూచించారు. మనుషుల రక్తంలో, జంతువుల పాలల్లో కూడా ప్లాస్టిక్ అవశేషాలు ఉండటం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోందని పవన్ అభిప్రాయపడ్డారు. ప్లాస్టిక్ నియంత్రణ అందరి బాధ్యతని పవన్ కల్యాణ్ అన్నారు. ప్లాస్టిక్ నియంత్రణపై ప్రజలకు అవగాహన అవసరమన్న పవన్, పారిశ్రామికవేత్తలు కూడా బాధ్యతగా వ్యవహరించాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు నిధులు కూడా అవసరమన్న ఉపముఖ్యమంత్రి, ప్రజల్లో అవగాహన రావాలంటే ఏం చేయాలనే అంశంపై కసరత్తు చేస్తున్నట్లు వివరించారు. తమ శాఖ ద్వారా ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పించేలా మూడు నెలల్లో కార్యచరణ సిద్ధం చేస్తామన్నారు. ప్రజలంతా కలిసి వచ్చినప్పుడే నిషేధం సాధ్యమని స్పష్టం చేశారు. "ఆవుల కడుపులో సుమారు 70 కిలోల ప్లాస్టిక్ తొలగించిన ఘటనలు నమోదయ్యాయి. ప్లాస్టిక్ భూమిలో కలవడానికి చాలా ఏళ్లు పడుతుంది. ప్లాస్టిక్ పూర్తిగా భూమిలో కలిసిపోవట్లేదు. చిన్నచిన్న ముక్కలుగా విడిపోయి అలానే ఉండిపోతుంది. వీటన్నింటికి సంబంధించి 2, 3 నెలల్లో



కార్యాచరణ ప్రణాళిక తయారుచేస్తాం. ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు తిరుమలలో చాలా ప్రయత్నం చేస్తున్నారు. తిరుమలలో లక్షలాదిమంది భక్తులు క్రమశిక్షణతో వ్యవహరిస్తున్నారు. తిరుమలకు బాటిళ్లు, కవర్లు ఎవరూ తీసుకెళ్లట్లేదు, ప్రత్యామ్నాయంగా గాజు సీసాలు తీసుకెళ్తున్నారు". విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమ మాట్లాడుతూ కాలుష్య నియంత్రణ మండలి అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారని ఆరోపించారు. కాలుష్య పరిశ్రమలపై చర్యలకు డిమాండ్ చేశారు. పవన్ కల్యాణ్? స్పందిస్తూ కాలుష్యం పేరుతో పరిశ్రమ మూసి వేస్తే వేలాది మంది ఉద్యోగులు రోడ్లపై పడతారని తెలిపారు. తప్పు చేసినట్లు తేలితే చర్యలు ఉంటాయని, రాంకీ సంస్థపై చర్యలు తీసుకున్న విషయం ప్రస్తావించారు. కాలుష్య నియంత్రణ మండలికి ప్రత్యేకంగా ఉద్యోగులు లేరని, స్థానిక సంస్థలతో కలిసి మాత్రమే వారు సమన్వయం చేసుకుని పని చేస్తారని వివరించారు. ఉప్పలపాడు పక్షుల కేంద్రం విషయంలోనూ చర్యలు తీసుకుంటామని పవన్ కల్యాణ్? అన్నారు. గత ప్రభుత్వం కాలుష్య నియంత్రణ బోర్డులో ఎవరినీ నియమించలేదన్న పవన్, పొల్యూషన్ అనేది స్థానిక సంస్థలతో సంబంధం ఉన్న విషయమని పేర్కొన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డులో ప్రత్యేకంగా ఉద్యోగులు లేరని, రాంకీ సంస్థకు షోకాజ్ నోటీసు ఇచ్చి చర్యలు తీసుకున్నామని తెలిపారు. వెంటనే చర్యలంటే ఎన్ని పరిశ్రమలు మూతపడిపోతాయో అలోచించాలని, పరిశ్రమలు ఆపేసుకుంటూ పోతే చాలా కుటుంబాలు రోడ్డుపై పడతాయని వ్యాఖ్యానించారు. పొల్యూషన్ లేకుండా ఏ పరిశ్రమా లేదన్న పవన్‌కల్యాణ్, కాలుష్య నియంత్రణ పరిశ్రమలు, ప్రజలు, అధికారుల బాధ్యత అని అన్నారు. అందరూ బాధ్యత తీసుకునేలా చర్యలు ఉండాలని, పారిశ్రామికవేత్తలను భయపెట్టడం తమ ఉద్దేశం కాదని తెలిపారు. పొల్యూషన్ వల్ల మాస్కులు పెట్టుకోవాల్సిన పరిస్థితులు వస్తాయని, అందుకే తానే వెళ్లి దీనిపై ఓ నివేదిక అందజేస్తానని పేర్కొన్నారు.

# గత ప్రభుత్వ చేతకాని పాలనలో పోలవరం పనులు రివర్స్



**మొదటిపేజీ తరువాయి** – సాగునీటి ప్రాజెక్టులపై రూ. 68,417 కోట్లు ఖర్చు చేస్తే, 2019-24 మధ్య వైసీపీ ప్రభుత్వం కేవలం రూ. 28,376 కోట్లు మాత్రమే వెచ్చించిందని విమర్శించారు. తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ ఒక్క ఏడాదిలోనే బడ్జెట్‌లో రూ. 12,454 కోట్లు కేటాయించిందని గుర్తుచేశారు. టీడీపీ హయాంలో 72 శాతం పూర్తయిన పోలవరం పనులను, గత ఐదేళ్లలో కేవలం 3.84 శాతం మాత్రమే ముందుకు తీసుకెళ్లారని, ఇది వారి చేతకానితనానికి నిదర్శనమని అన్నారు. రాష్ట్రంలోని నదుల అనుసంధానం ద్వారానే శాశ్వత నీటి భద్రత సాధ్యమని తాను బలంగా నమ్ముతానని చంద్రబాబు పునరుద్ఘాటించారు. దేశంలోనే తొలిసారిగా గోదావరి-కృష్ణా నదులను అనుసంధానం చేసిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనని గుర్తుచేశారు. రానున్న కాలంలో రాష్ట్రంలోని అన్ని నదులను అనుసంధానం చేసి, ప్రతి ఎకరాకు నీరందిస్తామని స్పష్టం చేశారు. ఒకప్పుడు రాయలసీమలో వేరుశనగ వేసిన రైతులకు పెట్టుబడి కూడా రాని దుస్థితి ఉండేదని, తాము అధికారంలో ఉన్నప్పుడు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చి ఆదుకున్నామని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో నల్గొండ జిల్లా ఫ్లోరైడ్ సమస్యతో అల్లాడుతుంటే, శ్రీశైలం ఎడమగట్టు కాలువ నుంచి ఎత్తిపోతల ద్వారా నీరందించి ఆ సమస్యను పరిష్కరించిన చరిత్ర తమదేనని చెప్పారు. ఈ ఏడాది దేవుడి దయతో వర్షాలు సమృద్ధిగా కురిసి రాష్ట్రంలోని జలాశయాలు 94 శాతం నిండాయని, సమర్థవంతమైన నీటి నిర్వహణతో భూగర్భ జలాలు కూడా పెరిగాయని సీఎం హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేలందరూ తమ నియోజకవర్గాల్లో భూగర్భ జలాలను పెంచే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. దివంగత ఎన్టీఆర్ సంకల్పించిన హంద్రీనీవా కాలువ ద్వారా 738 కిలోమీటర్ల దూరం నీటిని తరలించి, తన నియోజకవర్గమైన కుప్పం ప్రజల రుణం తీర్చుకున్నానని చంద్రబాబు భావోద్వేగంతో ప్రస్తావించారు. రూ. 3,800 కోట్లతో 468 చెరువులను నింపే కార్యక్రమం కొనసాగుతోందని వివరించారు. రాష్ట్ర విభజన సమయంలో పోలవరం ముంపు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో కలిపితేనే తాను ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తానని స్పష్టం చేయడం వల్లే, నాడు ప్రధాని మోదీ సహకారంతో ఆ ప్రాజెక్టు ఈ స్థాయికి వచ్చిందని సీఎం తెలిపారు.

# మళ్లీ అఫ్గాన్‌కు అమెరికా ఆర్మీ

**మొదటిపేజీ తరువాయి** – స్థావరాన్ని తిరిగి పొందాలని భావిస్తున్నామని వెల్లడించారు. ఆర్థిక, సైనిక రంగాల్లో అమెరికాతో పోటీపడుతున్న చైనాకు సమీపంలో ఉన్నందు వల్ల ఆ ఎయిర్‌బేస్‌కు ఎక్కువ ప్రాధాన్యం ఉందని ట్రంప్ పునరుద్ఘాటించారు. చైనా అణ్వాయుధాలు తయారుచేసే యూనిట్‌కు కేవలం గంట దూరంలో ఉండటం వల్ల కూడా తాము బగ్రామ్ ఎయిర్‌బేస్‌ను కోరుకుంటున్నామని చెప్పారు. ఇప్పుడు చాలా కొత్తకొత్త విషయాలు జరుగుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు.

**ఆ ఎయిర్ బేస్‌ను ఉచితంగా అఫ్గాన్‌కు ఇచ్చాం!**

"మాజీ అధ్యక్షుడు జో బైడెన్ వైఫల్యం వల్లే అఫ్గానిస్థాన్‌లో అమెరికా సమర్థిత ప్రభుత్వం కూలిపోయింది. నేను చేసిన తరహా పనులేవీ బైడెన్ చేయలేకపోయారు. కనీసం అమెరికా నాయకత్వాన్ని కూడా ఆయన గౌరవించలేదు. పుతిన్ విషయానికొస్తే, రష్యా గతంలో అకారణంగా ఆఫ్ఘనిస్తాన్‌ను సర్వనాశనం చేసింది. కానీ మేం వాళ్లను గౌరవంగా వదిలేశాం. ప్రపంచంలోనే అతిపెద్ద బగ్రామ్ ఎయిర్ బేస్‌ను ఉచితంగానే ఆఫ్ఘనిస్తాన్‌కు ఇచ్చాం. త్వరలో మేం మళ్లీ దాన్ని తీసుకుంటాం. రన్‌వే బలం, విస్తీర్ణం విషయాల్లో ఆ వైమానిక స్థావరం చాలా శక్తివంతమైంది. అక్కడ ఏదైనా ల్యాండ్ చేయొచ్చు. పెద్ద గ్రహాన్ని కూడా ఆ ఎయిర్ బేస్‌పై దింపొచ్చు. బైడెన్ అసమర్థత వల్లే గతంలో బగ్రామ్ వైమానిక స్థావరాన్ని అమెరికా ఆర్మీ





వదులుకుంది" అని ట్రంప్ పేర్కొన్నారు.

**ఎయిర్ బేస్ స్వాధీనానికి ప్లాన్ రెడీ అయిందా ?**

బగ్రామ్ ఎయిర్ బేస్‌కు సంబంధించి ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలపై అమెరికా వైట్‌హౌస్ ఇంకా స్పందించలేదు. ఆ వైమానిక స్థావరాన్ని తిరిగి పొందేందుకు వైట్‌హౌస్ లేదా పెంటగాన్ (అమెరికా రక్షణ విభాగం) ఏదైనా ప్లాన్‌ను రెడీ చేశాయా అని విలేకరులు అడిగిన ప్రశ్నకు బదులివ్వలేదు. దీనిపై ఆఫ్ఘనిస్తాన్‌లోని తాలిబన్ ప్రభుత్వంతో అమెరికా ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా చర్చలు జరుపుతోందా ? లేదా ? అనేది తెలియరావడం లేదు. అయితే 2021లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆర్థిక సంక్షోభం, అంతర్జాతీయ గుర్తింపు లభించకపోవడం, అంతర్గత సైనిక తిరుగుబాట్ల తలనొప్పిని తాలిబన్ సర్కారు ఎదుర్కొంటోందని ట్రంప్ చెబుతున్నారు. ఈ కారణాలతోనే మళ్లీ అమెరికాకు బగ్రామ్ ఎయిర్ బేస్‌ను అప్పగించేందుకు తాలిబన్లు సిద్ధమై ఉండొచ్చనే అంచనాలు వెలువడుతున్నాయి.

**గతవారమే తాలిబన్ సర్కారు కీలక ప్రకటన**

ప్రస్తుతానికి అమెరికా, తాలిబన్ సర్కారు మధ్య అధికారిక దౌత్య సంబంధాలు లేవు. రెండేళ్ల క్రితం ఆఫ్ఘనిస్తాన్‌కు వచ్చిన అమెరికా టూరిస్టు కిడ్నాప్‌కు గురయ్యాడు. ఇరుదేశాల చర్చల తర్వాత, అతడిని ఈ ఏడాది మార్చిలో రిలీజ్ చేశారు. అమెరికా, ఆఫ్ఘనిస్తాన్ సంబంధాలను సాధారణ స్థితికి తెచ్చే దిశగా ప్రయత్నాలు చేస్తున్నామని గతవారమే తాలిబన్ సర్కారు ప్రకటించింది. దీనిలో భాగంగా పరస్పర ఖైదీల బదిలీపై అమెరికా రాయబారితో ఒప్పందం కుదిరిందని వెల్లడించింది. ఈ సంప్రదింపుల ఫొటోలను తాలిబన్ ప్రభుత్వం విడుదల చేసింది. అందులో తాలిబన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తఖీ, అమెరికన్ బందీల విడుదలకు ట్రంప్ నియమించిన ప్రత్యేక రాయబారి ఆడమ్ బోహ్లెర్ ఉన్నారు.

# తెలంగాణలో కూడా ఓ ట్రంప్ ఉండేవాడు

**మొదటిపేజీ తరువాయి** – యాన్యువల్ ఫోరం' సదస్సులో పాల్గొన్న రేవంత్ రెడ్డి, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలను తీవ్రంగా తప్పుబట్టారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "ట్రంప్ లాంటి వ్యక్తుల ఆటలు ఎక్కువ రోజులు కొనసాగవు. వాళ్లు రాత్రి కలలో అనుకున్నది పగలు అమలు చేస్తుంటారు. ట్రంప్ ఒకరోజు ప్రధాని మోదీ తన మిత్రుడు అంటారు, మరుసటి రోజే భారత్‌పై 50 శాతం ప్రతీకార సుంకాలు విధిస్తానని బెదిరిస్తారు" అని విమర్శించారు. భవిష్యత్తులో భారతీయులకు వీసాలు ఇవ్వకపోతే నష్టపోయేది అమెరికానే అని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ అభివృద్ధికి తమ ప్రభుత్వం వద్ద స్పష్టమైన రూట్‌మ్యాప్ ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ నగరాన్ని కాలుష్య రహితంగా మార్చే ప్రణాళికలో భాగంగా, త్వరలోనే 3,000 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకురానున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం నగరంలో నడుస్తున్న నాన్-ఈవీ బస్సులను పూర్తిగా గ్రామాలకు తరలిస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాల్లో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో ఉందని గుర్తు చేశారు. అలాగే, హైదరాబాద్-బెంగళూరు మధ్య బుల్లెట్ రైలు ఏర్పాటు ప్రతిపాదన ఉందని, ఔటర్ రింగ్ రోడ్డుకు అనుబంధంగా రీజనల్ రింగ్ రోడ్డును నిర్మిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో డ్రగ్స్‌ను నిర్మూలించేందుకు ఏర్పాటు చేసిన 'ఈగల్ స్క్వాడ్' సమర్థవంతంగా పనిచేస్తోందని, ఇటీవల విడుదలైన పోలీస్ ర్యాంకింగ్‌లో తెలంగాణ దేశంలోనే నెంబర్‌వన్‌గా నిలిచిందని సీఎంరేవంత్ రెడ్డి వెల్లడించారు.



# ఒక ఆడబిడ్డపై నలుగురు కలిసి దాడి చేస్తున్నారు!



**మొదటిపేజీ తరువాయి** –


19 మధ్య కేసీఆర్ కేబినెట్‌లో ఒక్క మహిళ కూడా లేరని గుర్తు చేశారు. ఉద్యమం పేరుతో కేసీఆర్ కొన్ని వందల మంది పిల్లల ఉసురు పోసుకున్నారని ఆయన ఆరోపించారు. అది ఊరికే పోలేదని అన్నారు. హైదరాబాద్ మెట్రో విషయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కేటీఆర్ కలిసి అడ్డంకులు సృష్టిస్తున్నారని అన్నారు. ఎల్ అండ్ టీతో ఒప్పందం చేసుకుంటేనే అనుమతులు ఇస్తామని కేంద్రం చెబుతోందని అన్నారు. కేంద్రంలో ఉన్న కిషన్ రెడ్డి ఇలాంటి మెలికలు పెడుతున్నారని విమర్శించారు. కాళేశ్వరం అక్రమాలపై దర్యాప్తును సీబీఐకి ఇవ్వాలని కిషన్ రెడ్డి పదేపదే డిమాండ్ చేశారని, అలా చేస్తే 48 గంటల్లోనే ఈ కేసు విచారణ చేపట్టేలా చూస్తానని అన్నారని తెలిపారు. సీబీఐకి ఈ కేసును ఇచ్చి ఇన్ని రోజులు అవుతున్నా కిషన్ రెడ్డి ఎక్కడా మాట్లాడటం లేదని అన్నారు. సీబీఐ దర్యాప్తు ఆపాలని కేటీఆర్ కోరడంతో కిషన్ రెడ్డి దానిని అమలు చేశారని ఆరోపించారు. వారిద్దరి మధ్య అవినాభావ సంబంధం ఉందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపె ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ముఖ్యమంత్రి చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి మూడు బిల్లులు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్నాయని గుర్తు చేశారు. రాష్ట్రపతి నిర్ణయం తీసుకునే గడువు అంశం కోర్టు పరిధిలో ఉందని అన్నారు. దీనిపై సుప్రీంకోర్టు ఏం చెబుతుందో వేచి చూస్తున్నామని తెలిపారు. న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ఎమ్మెల్యేలు పార్టీ మారిన అంశంపై స్పందించిన ముఖ్యమంత్రి. ఎమ్మెల్యేలు పార్టీ మారిన అంశంపై కూడా రేవంత్ రెడ్డి స్పందించారు. పార్టీ ఫిరాయింపులపై నిర్దిష్ట నియమాలు ఏవీ స్పష్టంగా లేవని ఆయన అన్నారు. ఎమ్మెల్యేలు పార్టీ మారిన అంశంపై బీఆర్ఎస్ నేతలకే స్పష్టత లేదని అన్నారు. ఆ పార్టీకి 37 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని అసెంబ్లీలో హరీశ్ రావు చెప్పారని గుర్తు చేశారు. 37 మంది కాదని కేటీఆర్ ఇంకో మాట చెబుతున్నారని ఎద్దేవా చేశారు. ఇంటికొచ్చిన వారికి కండువా వేస్తే పార్టీ మారినట్లు అవుతుందా? అని ప్రశ్నించారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక

శనివారం 20 - 09 - 2025

# జూబ్లీహిల్స్‌లో అధికార పార్టీ అయినా కాంగ్రెస్ కార్పొరేటర్ సి.ఎన్.రెడ్డి అనుచరుల దాడి...!

**తెలంగాణ సేన న్యూస్ హైదరాబాద్, సెప్టెంబర్ 10 :** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రైమత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ సి.ఎన్. రెడ్డి అనుచరులు దాడికి పాల్పడ్డారని ఆరోపణలు వెలువడుతున్నాయి.ఫిర్యాదుదారు కె. సమీనా వివరాల ప్రకారం, తన భర్త కె. లక్ష్మణ్‌కు వారసత్వంగా వచ్చిన ఇంటిపై (హౌస్ నెం. 8-3-228/678/895, కార్మికనగర్, యూసుఫ్‌గూడ) యాజమాన్య హక్కులపై వివాదం తలెత్తింది. ఈ క్రమంలో తన అక్క బంధువులు. ఆర్. లక్ష్మి జయప్రభు, ఆమె కూతురు జె. రామేశ్వరి, అలాగే సందీప్, అన్నపూర్ణ, మాలతి, సాబెర్, బాండ్, రబ్బానీ, సలాం, అక్బర్, రవిశంకర్, వినోద్ గౌడ్ తదితరులు దాదాపు 9%-%10 మంది కలిసి సెప్టెంబర్ 4న మధ్యాహ్నం 12 గంటల సమయంలో తన ఇంటిలోకి నేరపూర్వకంగా చొరబడి దాడికి పాల్పడినట్లు సమీనా ఆరోపించారు.దాడి సమయంలో తన కుటుంబ సభ్యులను దుర్భాషలాడి, కొట్టి, ఇంటిని ధ్వంసం చేసినట్లు ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనలో పాలుపంచుకున్నవారు కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ సి.ఎన్. రెడ్డి అనుచరులేనని సమీనా స్పష్టం చేశారు.సమీనా తెలిపిన ప్రకారం, తాము 112 ఎమర్జెన్సీ నంబర్‌కు కాల్ చేసిన తర్వాత కేసు మధురనగర్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయింది. అయితే, గతంలో బోరబండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు స్వీకరించలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.అధికార అడ్డతో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ పోలీసులకు చెప్పడంతో ఆమె కేసు పెట్టినప్పటికీ నమోదు చేయడాన్ని నిరాకరించారని, మహిళ అని చూడకుండా తనను బెదిరించారని సమీనా ఆరోపించారు. తక్షణ చర్యలు తీసుకోకపోతే న్యాయం కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆమె హెచ్చరించారు.



# ఉపాధ్యాయునికి పదవి విరమణ మహోత్సవం

**నర్సంపేట తెలంగాణ సేన :** స్థానిక ఇటుకలపల్లి గ్రామం నందు 19-09-2025 శుక్రవారం రోజున %ఖవీ ూ=×% జడ్.పి.హెచ్.ఎస్ ఇటుకలపల్లి పాఠశాల యందు ప్రధానోపాధ్యాయురాలు పోతురాజు రమాదేవి ఆధ్వర్యంలో ఉన్నతాధికారుల ఆదేశానుసారం గణితం బోధికులు బొల్లి వెంకటయ్య కు పదవి విరమణ వేడుక శాలువా మెమొంట మిఠాయిలతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మాట్లాడుతూ వెంకటయ్య ఉపాధ్యాయులు 28 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగి మంచి ఆరోగ్యంతో పదవి విరమణ పొందడం ప్రతి ఉపాధ్యాయులకు ఆనందకరంగా భావిస్తు ఉపాధ్యాయుడు నిరంతర విద్యార్థి అనే విధంగా వృత్తి ధర్మాన్ని కొనసాగించడం నేటి విద్యార్థులే భవిష్యత్తు భారత నిర్మాతలని గుర్తెరిగి ఆదర్శ ఉపాధ్యాయుడిగా బాధ్యతలు నిర్వహించడని 1997 సంవత్సరంలో తూర్పుగోదావరి జిల్లా పత్తిపాడు మండలం రైతు పాలెం గ్రామంలో పాఠశాల యందు ఉపాధ్యాయ ఉద్యోగ బాధ్యతలు స్వీకరించి పలు బదిలీలు తో 2024 సంవత్సరంలో ఇటుకలపల్లి జిల్లా ప్రజా పరిషత్ స్కూల్లో 16 నెలలుగా ఉద్యోగ విధులు నిర్వహించి ఈ రోజు పదవి విరమణ చెందడం పలు ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు ఏ ఏ పి సి చైర్ పర్సన్ విజేత మాజీ చైర్పర్సన్ పొన్నం మహేశ్వరి ఉపాధ్యాయులు జి కిరణ్ ఏ రవీందర్ బి కల్పనా నాజ్ ఫాతిమా కె డానియల్ పాల్ పి సుధాకర్ ఎస్ ప్రతాప్ బి రఘుపతి ఏ ప్రభాకర్ జి ఆండాళ్ ఎం అరుణ డి శ్రీలత సి హెచ్ చందన బి శ్రీనివాస్ ఈ లెనిన్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మోకుదెబ్బ నాయకుల అరెస్ట్ అప్రజాస్వామికం



**నర్సంపేట తెలంగాణ సేన :** నిజామాబాదు జిల్లా తాళ్లరాంపూర్ లో గౌడ కులస్థులపై దాడి చేసిన వీడీసీ సభ్యుల ఇండ్లు ముట్టడికి గౌడ సంఘాల పిలుపు మేరకు బయలుదేరుతున్న మోకుదెబ్బ నాయకులను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు.ముందస్తుగా నిర్మల్ పట్టణంలోని దివ్యానగర్ లో ఉన్న మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్ ను నిర్మల్ పోలీస్ లు అరెస్ట్ చేసి తీసుకెళ్లడం దారుణమన్నారు.గౌడ జాతి బిడ్డల రక్షణకై పోరాటం చేస్తున్న గౌడ సేన జాతీయ నాయకులను, తెలంగాణా నాయకులను ఆంధ్రప్రదేశ్ నుండి వస్తున్న నాయకులను ఎక్కడకు అక్కడ చట్టాన్ని ఉపయోగించి అణగ ద్రోక్కాలని చూడటం సరికాదన్నారు.తాళ్లరాంపూర్ లో 40 గౌడ కుటుంబాలను రామాలయం లోకి రాకుండా అడ్డుకొని గ్రామం నుండి వెలి వేసినప్పుడు ఈ పోలీసులు ఎందుకు చట్ట ప్రకారం చర్యలు తీసుకో లేదన్నారు.గౌడ కులస్థుల వృత్తి కి ఆధారమైన ఈత వనంలోని చెట్లను తగలబెట్టి వృత్తి పై దెబ్బకోట్టే విదంగా చేస్తే వారిని అరెస్ట్ చేయడం చేతకాని చట్టం గౌడ జాతికి రక్షణ కోసం నడుంబిగించిన గౌడ సంఘాల నాయకులను అరెస్ట్ చేయడం అంటే గౌడ జాతిని అణగద్రోక్కడా మేనాన్నారు.ఈత చెట్లు నరికి నందుకు గీత కార్మికులు కేసు పెడితే అరెస్ట్ కోసం వెళ్లిన ఎక్సయిజ్ పోలీసులతో పాటు గౌడ కులస్తుల పై దాడి చేసిన వీడీసీ వారిని అరెస్ట్ చేయని చట్టం ఇప్పుడు జాతి అస్తిత్వం కోసం పోరాడుతున్న నాయకులను పోలీస్ స్టేషన్ కు తరలించడం ఎంత వరకు సభన్నారు.గౌడ జాతి రక్షణ కోసం నిరంతరం పోరాడే నాయకులకు అండగా నిలవాలని,పాపన్న మహారాజ్ వారసులం అని నిరూపించు కోవాలన్నారు.ఎన్ని అరెస్ట్ లు చేసినా నిజామాబాదు తాళ్లరాంపూర్ వీడీసీల ఇండ్లను ముట్టడించి, గీత కార్మికులకు అండగా నిలువాళన్నారు.

# కార్యకర్తలే పార్టీకి బలం బలగం బిఆర్ఎస్ పార్టీ పటిష్టంగానే ఉంది

**దమ్మున్న నాయకుడు మన కేసీఆర్**

**కోనరావుపేట మండల విస్తృత స్థాయి సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు**

**కోనరావుపేట, సెప్టెంబర్ 19 (తెలంగాణ సేన) :** భారతీయ రాష్ట్ర సమితి పార్టీ కెసిఆర్ గారి సారథ్యంలో పటిష్టంగా ఉందనీ.. కార్యకర్తలే పార్టీకి బలం బలగమని, దమ్మున్న నాయకుడు కేసీఆర్ అని, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి గుర్తులు ఎవరు చెరపలేరని, కాంగ్రెస్ పార్టీ అబద్ధాల పునాదితో ప్రభుత్వం ఏర్పాటు చేసి 22 నెలల్లో ప్రజల్లో తీవ్రంగా వ్యతిరేకత ను ఎదుర్కొంటుందని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు గారు అన్నారు. శుక్రవారం కొనరావుపేట మండలంలోని మల్కపేట గ్రామంలో మండల స్థాయి విస్తృత సమావేశాన్ని వారు ఏర్పాటు చేసి కార్యకర్తలతో మాట్లాడారు. ముందుగా మండలంలోని ప్రతి గ్రామం నుండి కార్యకర్తల తో మాట్లాడించారు. వారు చెప్పిన సలహాలను సూచనలను పరిగణలోకి తీసుకొని పార్టీని మరింత బలోపేతంగా ముందుకు తీసుకెళ్తామన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ నుండి వెళ్లినవారు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎన్నో పెద్ద పదవులు అనుభవించి ఇప్పుడు పదవి వ్యామోహంపై పార్టీ నుండి వెళ్లారని, ఒక్కరో.. ఇద్దరూ పార్టీ మారినంత మాత్రాన మాకు జరిగే నష్టం ఏం లేదన్నారు. ఇంకా మా పార్టీలో గులాబీ సైనికులు ఉన్నారని స్థానిక సంస్థలు పెట్టడానికే కాంగ్రెస్ ప్రభుత్వానికి భయం పట్టుకుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే గారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమవుతున్నారని, కేవలం ఫోటోలకు ఫోజులకు పరిమితమే అవుతుందని, ప్రజా పాలన అంటే ప్రజలకు అభివృద్ధి చేసి చూపించాలని అన్నారు. ప్రెస్ మీట్ లో అడిగిన ప్రశ్నలకే మలకపేట రిజర్వాయర్ కు నీళ్ల వదిలారని, వేములవాడలోనీ మూలవాగు రెండో వంతెన పనులు ప్రారంభించారని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు గురించి ఫ్లెక్సీ లలో ప్రతి మండలంలో ఆయా గ్రామాల్లో పెట్టిస్తే ఓర్వలేని కాంగ్రెస్ నాయకులు మా పార్టీ కార్యకర్తలపై అనవసరపు కేసులు పెడుతున్నారన్నారు. విప్ ఆది శ్రీనివాస్ సొంత గ్రామమైన రుద్రంగిలో యూరియా కొరత ఉందని అడిగితే వెంటనే అక్కడికి యూరియా బస్తాలు పంపించారనీ... ఇది మీ ప్రజా పాలన ఒకరు చెబితే తప్ప మీకు పాలన అంటే ఏంటో తెలియడం లేదు. మీ ముఖ్యమంత్రికి హైడ్రా లో పనిచేసే వారికి జీతాలు ఇవ్వడం తెలియదు.. బాధితులు నేరుగా సోషల్ మీడియాలో ప్రభుత్వం గురించి వారి పాలన గురించి పోస్టులు పెడుతున్నారు. ఇది మీరు చేస్తున్న పాలన అని మేము గుర్తు చేస్తున్నామన్నారు. ఒకవైపు బండి సంజయ్ గారిని చూస్తే చాలా బాధగా అనిపిస్తుంది. మోడీ ప్రభుత్వం 10 ఏళ్లలో యూరియా కొరత లేదని ఒకసారి అంటాడు.. మళ్ళీ కొత్తగా కేంద్రం నుండి యూరియా కొరత ఉందని అంటున్నారు. పొంతన లేని సమాధానాలు చెప్పి ప్రజలను మభ్యపెట్టి పాలన చేస్తున్నారన్నారు. ఏది ఏమైనా మా పార్టీ మాత్రం కెసిఆర్ గారి సారథ్యంలో ఎంతో పటిష్టంగా ఉంది .. మళ్లీ కెసిఆర్ గారు ముఖ్యమంత్రి గా తెలంగాణ ప్రజలకు పాలన అందించి అభివృద్ధి పదంలో తీసుకువెళ్తారని కార్యకర్తలకు ఉద్దేశించి మాట్లాడారు.



# దసరా నవరాత్రుల సందర్భంగా రాజన్న ఆలయంలో ఏర్పాట్లు



**వేములవాడ, సెప్టెంబర్ 19 (తెలంగాణ సేన) :** దసరా నవరాత్రులు మరియు బతుకమ్మ పండుగ సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. ధర్మగుండం శుద్ధి చేయడం, ఆలయ ప్రాంగణం విద్యుత్ దీపాలతో అలంకరించడం, స్వామివారి బంగారు-వెండి సేవ వాహనాలను శుభ్రపరచడం వంటి ఏర్పాట్లు అధికారులు చేస్తున్నారు.భక్తులు, ముఖ్యంగా బతుకమ్మ ఆడే మహిళలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ఆలయ అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో శ్రీమతి ఎల్. రమాదేవి గారు సిబ్బందికి తగిన సూచనలు చేశారు.శ్రీ దేవి నవరాత్రోత్సవాలు 22.09.2025 సోమవారం నుండి 02.10.2025 గురువారం వరకు (11) రోజులు జరుగనున్నాయి. ఈ సందర్భంగా ఆలయ ఆర్జిత సేవలైన నిత్య కళ్యాణములు, మహా లింగార్చన, శ్రీ సత్యనారాయణ వ్రతములు, ఆకులపూజలు, పల్లకి సేవలు నిలిపివేయనున్నట్లు అధికారులు తెలిపారు. అభిషేకములు, అన్నపూజలు మాత్రం సమయానుకూలంగా నిర్వహించబడునని మరియు 01.10.2025 (మహర్నవమి): తెప్పోత్సవం,02.10.2025 (విజయ దశమి): అంబారి సేవ, శమీ పూజలు ఉన్నందున, ఈ రెండు రోజుల్లో పెద్ద సేవ టికెట్లు కూడా నిలిపివేయబడతాయని, భక్తులు గమనించగలరని ఆలయ అధికారులు విజ్ఞప్తి చేశారు.

**నవరాత్రుల సందర్భంగా రోజూ వారీగా అమ్మవారి అలంకారముల వివరములు (2025)**

- **22-09-2025:** శైలపుత్రీ దేవి అలంకారం
- **23-09-2025:** బ్రహ్మచారిణి అలంకారం
- **24-09-2025:** చంద్రఘంటా దేవి అలంకారం
- **25-09-2025:** కూష్మాండ దేవి అలంకారం
- **26-09-2025:** కూష్మాండ దేవి అలంకారం
- **27-09-2025:** స్కందమాత అలంకారం
- **28-09-2025:** కాత్యాయినీ దేవి అలంకారం
- **29-09-2025:** కాళరాత్రి దేవి అలంకారం
- **30-09-2025:** మహాగౌరీ దేవి అలంకారం (దుర్గాష్టమి)
- **01-10-2025:** సిద్ధిదాత్రి దేవి అలంకారం (మహర్నవమి)
- **02-10-2025:** శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారం, పాలవెల్లిలో శ్రీ రాజరాజేశ్వరీ దేవి అలంకారము (విజయదశమి).

# మహిళలు ప్రత్యేక ఆరోగ్య క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**స్వస్త్ నారీ, సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం పై అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 19 (తెలంగాణ సేన) :** మహిళల ఆరోగ్యం కోసం స్వస్త్ నారీ, పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, స్వస్త్ నారీ, సశక్తి అభియాన్ కార్యక్రమం అమలు పై వైద్య అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం ప్రతి ఆరోగ్య కేంద్రం, సబ్ సెంటర్ పరిధిలో స్వస్త్ నారీ సాశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా ప్రత్యేక వైద్యులతో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయాలని అన్నారు. హెల్త్ క్యాంపు కు స్పెషలిస్ట్ డాక్టర్లు హాజరయ్యేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు.వైద్య ,కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వస్త్ నారీ, సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం మన జిల్లాలో 99 క్యాంపులు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు.హైపర్ టెన్షన్, డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వికల్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్, అనేమియా, టీబీ వంటి వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరుగుతాయని అన్నారు. గైనకాలజిస్ట్, ఐ స్పెషలిస్ట్ ,ఇయర్స్ స్పెషలిస్ట్, దేర్మటాలజిస్ట్, డెంటల్ సర్జన్ వంటి ప్రత్యేక వైద్యుల సేవలను వినియోగించుకోవాలని అన్నారు.జిల్లాలోని ప్రతి గర్భిణీ మహిళ 100 శాతం ఏ.ఎన్.సి చెకప్ చేయించుకునేలా చూడాలని, పిల్లలకు అవసరమైన ఇమ్యునైజేషన్ డోసులు సకాలంలో అందించాలని అన్నారు. మహిళలకు వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారం పై అవగాహన కల్పించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రజిత ప్రోగ్రాం ఆఫీసర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు విజయవంతం చేయాలి - నందబాల శర్మ



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్ధిపేట జిల్లా గజ్వేల్ లో శుక్రవారం ప్రముఖ పురోహితులు నంద బాల శర్మ మాట్లాడుతూ తెలంగాణలో అత్యంత సంతోషంగా జరుపుకునే పండగలు పెద్ద బతుకమ్మ పండుగ 01 - 10 - 2025 రోజున అలాగే 02 - 10 - 2025 రోజున దసరా నిర్వహించుకోవాలని అన్నారు శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయం లో నిర్వహించే దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వచ్చే 22 - 09 -2025 నుండి 03 - 10 - 2025 వరకు నిర్వహించే శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు విజయవంతం చేయాలని, శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో ప్రతిరోజు విశేష పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయడం జరుగుతుందని, శ్రీ మహంకాళి ఆలయంలో భక్తుల ఇలవేల్పుగా మారిందని, మహంకాళి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఆలయం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందని, దాతల సహకారంతో అత్యంత సుందరంగా దేవాలయాన్ని విస్తృతం చేస్తున్న సందర్భంగా ఇంకా దాతలు ఎవరైనా ఉంటే శ్రీ మహంకాళి ఆలయ కమిటీ సభ్యులు సంప్రదించాలని కోరారు.

# రహమత్ నగర్ డివిజన్ వినాయక నగర్ బస్తీలో కాంగ్రెస్ కార్పొరేటర్ అనుచరుల అక్రమ నిర్మాణం మళ్లీ ప్రారంభం..!



**తెలంగాణ సేన న్యూస్ / జూబ్లీహిల్స్ నియోజకవర్గం :** రహమత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ సి.ఎన్. రెడ్డి అనుచరులు మళ్లీ అక్రమ నిర్మాణానికి తెరతీశారు. ఇప్పటికే జిహెచ్ఎంసి అధికారులు ఆ నిర్మాణాన్ని కూల్చివేసినప్పటికీ, అదే ప్రదేశంలో తిరిగి పనులు మొదలు పెట్టడం స్థానికుల్లో తీవ్ర ఆగ్రహానికి కారణమైంది.ప్రభుత్వ అనుమతులు లేకుండా, తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి నిర్మాణం సాగిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. నిబంధనలను పట్టించుకోకుండా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్పొరేటర్ సిఎన్ రెడ్డి దగ్గరుండి పర్యవేక్షణ చేస్తున్నాడు ఎందుకంటే దానికి కాంగ్రెస్ బ్యానర్లు కడుతూ ప్రచారం చేసుకుంటున్నారు.స్థానికుల డిమాండ్:వెంటనే అక్రమ నిర్మాణాన్ని ఆపాలి. లేదంటే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. మరియు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉండాలి. స్థానికులు కోరుతున్నారు. వెంటనే జిహెచ్ఎంసి మండల అధికారులు ఇమీడియట్లీ అక్రమ నిర్మాణాన్ని పరిశీలించి చర్యలు తీసుకోవాలని మనవి చేయుచున్నాము.

# ట్రాక్టర్ బోల్తా ఒకరు మృతి నలుగురికి గాయాలు

**తెలంగాణ సేన న్యూస్ మిడ్జిల్ :** ఇటుక బట్టి లోడ్ తో వెళ్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడడంతో ఒకరు అక్కడికే అక్కడే మృతి చెందిన ఘటన మండలం మిడ్జిల్- వెల్జాల్ రోడ్డు సమీపంలో చోటు చేసుకుంది. గ్రామస్తుల వివరాలు ప్రకారం మిడ్జిల్ మండలంలోని వాడియాల గేటు సమీపంలో సిమెంటు ఇటుక బట్టి నుండి ఒక టాక్టర్ సిమెంటు ఇటుక లోడ్ తో తలకొండపల్లి మండలంలోని మాదయిపల్లి కి వెళ్తుండగా సోలార్ సమీపంలో టాక్టర్ బోల్తా పడి దీంతో జంగయ్య అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు గాయపడ్డ వారిని 108 లో కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి మండలంలోని కుట్ర గ్రామానికి జంగయ్య బతుకుదెవరు కోసం మిడ్జిల్ తన బంధువుల దగ్గర వచ్చి ఇటుక పట్టిలో పనిచేస్తున్నాడు.

# నూతన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి

**నర్సంపేట తెలంగాణ సేన :** ఖానాపురం మండలం అయోధ్య నగర్ నూతన గ్రామపంచాయతీ భవనాన్ని 20 లక్షలతో నిర్మించగా నేడు నూతన భవనాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన గౌరవ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల నాయకులు గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయం కమ్మరి శ్రీను



**తెలంగాణ సేన న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయం అని బీజేపీ సీనియర్ నాయకుడు కమ్మరి శ్రీను అన్నారు శుక్రవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 16 వ వార్డ్ లోని ఒక కాలనీలో విద్యుత్ స్తంభాలకు కరెంట్ తీగలు ఇటీవల కురిసిన వర్షాలకు తెగి పడడం గమనించి తన స్వంత ఖర్చులతో విద్యుత్ తీగలను,విద్యుత్ స్తంభాలు సరిచేస్తూ, ప్రజలకు సేవ చేస్తున్న బిజెపి సీనియర్ నాయకుడు కమ్మరి శ్రీను ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు బిజెపి వైపు ఉన్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపు ఖాయమని, కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం అయిందని,అలాగే బి ఆర్ ఎస్ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరని, ఎక్కువ శాతం ప్రజలు బిజెపి వైపు ఉన్నారని రాబోయే ఎన్నికల్లో బిజెపి గెలుపు ఖాయమని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బీజేపీ కైవసం చేసుకుంటోందని ధీమా వ్యక్తం చేశారు.ం

# కుటుంబంతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు




**సెప్టెంబర్ 19 ( ప్రతినిధి బాసర) తెలంగాణ సేన : నిర్మల్ జిల్లా బాసర :** ప్రముఖ నిర్మాత , తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు దంపతులు శుక్రవారం శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి చేరుకున్న వీరిని ఆలయ అధికారులు, అర్చకులు సాదర స్వాగతం పలికారు. అమ్మవారి చెంత దిల్ రాజు దంపతులు ప్రత్యేక కుంకుమార్చన జరిపించి హారతి ఇచ్చారు. అనంతరం దిల్ రాజును శాలువాతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వీరి వెంట ఆలయ సిబ్బంది అధికారులు ఉన్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
శనివారం 20 - 09 - 2025

# లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలనుకోవడం దుర్మార్గం

## దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం, లంబాడీలకు మా పూర్తి మద్దతు ఉంటుంది.

### మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి



**తెలంగాణ సేన న్యూస్ :** జడ్చర్ల పట్టణం అంబేద్కర్ చౌరస్తాలో షెడ్యూల్డ్ తెగల (%లు%) జాబితా నుండి లంబాడీ /బంజారా / సుగలి వర్గాలను తొలగించే కుట్రకు నిరసనగా చేపట్టిన నిరహార దీక్షకు మాజీ మంత్రి వర్యులు డా.సి.లక్ష్మారెడ్డి గారు హాజరై సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ పబ్బం గడుపుకోవడానికి కొంతమంది కుట్రలు చేస్తున్నారని తెలిపారు.లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలనుకోవడం దుర్మార్గమని...దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తునామన్నారు.లంబాడీ సోదరులు రిజర్వేషన్లతో ఇప్పుడిప్పుడే అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రిజర్వేషన్ల పెంపు,తండాలను గ్రామ పంచాయతీలుగా చేయడం, ప్రతి తండాకు మంచినీటి సౌకర్యంతో సహా అనేక కార్యక్రమాలు చేశామని గుర్తు చేశారు.జిల్లా బిఆర్ఎస్ పార్టీ తరుపున లంబాడీలు చేపట్టే అన్ని కార్యక్రమాలకు మద్దతు ఉంటుందన్నారు.అన్ని రకా.

# అటవీ, గిరిజన ప్రాంతాల పరిధిలో అభివృద్ధి పనులను చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్ :సెప్టెంబర్ 19:తెలంగాణ సేన న్యూస్ :** జిల్లాలోని అటవీ, గిరిజన ప్రాంతాల పరిధిలో అభివృద్ధి పనులను చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అటవీ ప్రాంతాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన అంశాలపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్, రహదారులు, భవనాల శాఖల ద్వారా మంజూరైన పనులపై సమగ్ర సమీక్ష జరిపారు. ఇప్పటికే చేపట్టిన పనుల పురోగతిని, అటవీ, రెవెన్యూ శాఖల అనుమతుల మంజూరు స్థితిని వివరంగా అధికారుల నుండి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అటవీ ప్రాంతాల్లో ప్రాజెక్టులు అమలు చేయడంలో ఎదురవుతున్న సమస్యలను అధిగమించేందుకు సమన్వయం అవసరమని సూచించారు. ముఖ్యంగా ఖానాపూర్, దస్తురాబాద్, కడెం, సారంగాపూర్ మండలాలలోని ఆయా ప్రాంతాలలో రెవెన్యూ, అటవీ శాఖలు కలసి జాయింట్ సర్వే చేపట్టి, అటవీ హద్దులు, భూవివాదాలు లేకుండా పనులను పూర్తి చేయాలని సూచించారు. అలాగే స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ సర్వే, అభివృద్ధి పనుల పర్యవేక్షణ వంటి అంశాలపై చర్చించారు. అటవీ, గిరిజన ప్రాంతాల్లో ప్రాథమిక సౌకర్యాల కల్పనపై అధికారులు వేగంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డిఎఫ్ఓ నాగినిబాను, బైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబును కలవడంలో ఎలాంటి దాపరికాలు లేవు

## కేటీఆర్ వ్యాఖ్యలపై రేవంత్ రెడ్డి స్పందన

## కేటీఆర్ లోకేశ్‌ను ఎందుకు కలిశారో చెప్పాలని నిలదీత




ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును ముఖ్యమంత్రి హోదాలోనే కలిశానని, ఆ సమావేశంలో ఎలాంటి దాపరికం లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అయితే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్... ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్‌ను ఎందుకు కలవాల్సి వచ్చిందో వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు.ఢిల్లీలో విలేకరులతో మాట్లాడుతూ, గతంలో చంద్రబాబును అరెస్టు చేసినప్పుడు హైదరాబాద్‌లో ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసన తెలిపారని, ఆ సమయంలో కేటీఆర్ వారిని అణచివేశారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. "లోకేశ్ తమ సోదరుడి వంటి వారని చెప్పే కేటీఆర్, చంద్రబాబు కష్టాల్లో ఉన్నప్పుడు కనీసం స్పందించలేదు. పైగా నిరసన తెలిపిన వారిపై చర్యలు తీసుకున్నారు" అని ఆయన విమర్శించారు.తనపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలకు సమాధానంగానే తాను కేటీఆర్, లోకేశ్ భేటీ విషయాన్ని ప్రస్తావించాల్సి వచ్చిందని రేవంత్ రెడ్డి తెలిపారు. "నన్ను, చంద్రబాబును ఒకటేనని ప్రచారం చేస్తున్నారు. అందుకే కేటీఆర్, లోకేశ్ ఎందుకు కలిశారో చెప్పాలని అడిగాను" అని ఆయన వివరించారు. తన వ్యాఖ్యలకు నారా లోకేశ్‌తో ఎలాంటి సంబంధం లేదని, లోకేశ్‌ను చీకట్లో ఎందుకు కలిశారో కేటీఆరే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# ఆర్జీయుకేటి బాసరలో ఐ.ఇ.ఇ.ఇ. విద్యార్థి శాఖ ప్రారంభోత్సవం

**సెప్టెంబర్ 19 ( ప్రతినిధి బాసర ) తెలంగాణ సేన :** నిర్మల్ జిల్లా :- బాసర రాజీవ్ గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ బాసరలో ఐ.ఇ.ఇ.ఇ. విద్యార్థి శాఖను ఇ.సి.ఇ. విభాగంలోని దాని కార్యాలయంలో ప్రముఖ పరిశ్రమ నాయకుల సమక్షంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ విభాగంలోని ఐఇఇఇ రీజియన్ 10 స్టూడెంట్ యాక్టివిటీ చైర్పర్సన్ డాక్టర్ జి. శ్రీలక్ష్మి, ఐఇఇఇ హైదరాబాద్ విభాగం విద్యార్థి ప్రతినిధి శ్రీ వివిన్, విశిష్ట అతిథులు వి.సి. ప్రొఫెసర్ ఎ. గోవర్ధన్, ప్రముఖ చిత్ర నిర్మాత దిల్ రాజు, రాజు రెడ్డి(కాకతీయ శాండ్బాక్స్ సహ వ్యవస్థాపకుడు), యువ పారిశ్రామికవేత్తలు వైఘూరెడ్డి (లార్విన్ ఎఐ సహ వ్యవస్థాపకులు) రక్షిత్ రెడ్డి (స్కాట్ బెటర్ సహ వ్యవస్థాపకుడు), సాయి కిరణ్ చంద (సైస్పేస్ సహ వ్యవస్థాపకుడు) పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీలక్ష్మి మాట్లాడుతూ, ఐఇఇఇ యొక్క ప్రాముఖ్యతను మరియు సాంకేతిక పరిజ్ఞానం మరియు ఆవిష్కరణల పురోగతిపై దాని ప్రపంచ ప్రభావాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు. హైదరాబాద్ విభాగం కింద 39 గ్లోబల్ సొసైటీలు మరియు 20 సెక్షనల్ సొసైటీల ద్వారా సహకారం, సాంకేతిక అభ్యాసం మరియు విద్యార్థుల నిశ్చితార్థాన్ని పెంపొందించడంలో ఐఇఇఇ పాత్రను ఆమె నొక్కి చెప్పారు. ఐఇఇఇ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనాలని, వారి సాంకేతిక నైపుణ్యాలు, వృత్తిపరమైన నెట్వర్క్లను పెంపొందించుకునే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె విద్యార్థులను ప్రోత్సహించారు. గౌరవనీయులు. వైస్ ఛాన్సలర్, డీన్స్, హెచ్ఓడిలు మరియు ఇతర ప్రముఖులు మొత్తం ఐఇఇఇ స్టూడెంట్ బ్రాంచ్ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐఇఇఇ ఎస్బి కౌన్సిలర్ డాక్టర్ నామాని రాకేశ్ మరియు స్టూడెంట్ బ్రాంచ్ చైర్ పర్సన్ జి. వంశీ కూడా ప్రసంగించారు, వారు స్టూడెంట్ బ్రాంచ్ అభివృద్ధికి తమ దృష్టిని మరియు రోడ్ మ్యాపును పంచుకున్నారు. కార్యనిర్వాహక కమిటీ సభ్యులను వేదికపైకి ఆహ్వానించి, రాబోయే కార్యక్రమాలు, కార్యకలాపాలకు మార్గదర్శకులుగా పరిచయం చేశారు. విద్యార్థులలో ఆవిష్కరణ, పరిశోధన మరియు నాయకత్వాన్ని పెంపొందించే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమం ఆర్జీయుకేటి బాసరలో ఐఇఇఇ విద్యార్థి శాఖకు




నూతనత్వాన్ని ఆపాదించింది. ప్రముఖ అతిథుల హాజరు విద్యార్థులలో నూతనోత్తేజాన్ని కలిగించింది. వారి ఆలోచనలు, సాంకేతిక పరిజ్ఞానం ద్వారా సమాజానికి ప్రభావవంతమైన సహకారాన్ని అన్వేషించడానికి విద్యార్థులను ఒక ప్రేరణనిచ్చింది.

# భారీ వర్షాల ప్రభావంతో దెబ్బతిన్న రహదారులపై అత్యవసర మరమ్మత్తులు

## జిల్లా కలెక్టర్ ఆదేశాలు

**నిర్మల్ :సెప్టెంబర్ 19:తెలంగాణ సేన :** జిల్లాలో ఇటీవలి కురిసిన భారీ వర్షాల కారణంగా పంచాయతీరాజ్, ఆర్ %ఆ% బి (రోడ్స్ %ఆ% బిల్డింగ్స్) శాఖ పరిధిలోని రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అనేక గ్రామీణ ప్రాంతాలు మాండల కేంద్రాలకు, జిల్లా కేంద్రానికి కలిసే రహదారులు గుంతలు పడటంతో, రవాణా అంతరాయం ఏర్పడింది. ప్రజలు రోజువారీ ప్రయాణంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ దృష్టికి వచ్చిన వెంటనే, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష జరిపి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇంజనీరింగ్ బృందాలు ఇప్పటికే నష్టపరిహారం అంచనాలు వేసి, అత్యవసర మరమ్మత్తు పనులు ప్రారంభించాయి. రహదారులపై వర్షాల వల్ల ఏర్పడిన గుంతలను పూడ్చి, నీటి నిల్వలను తొలగించి, వాహన రాకపోకలు సురక్షితంగా సాగేందుకు తాత్కాలిక మరమ్మత్తులు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి మాండల, జిల్లా కేంద్రాలకు కలిపే ప్రధాన రహదారులకు ప్రాధాన్యం ఇచ్చి మరమ్మత్తు పనులు వేగవంతం చేస్తున్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు రవాణా ఇబ్బందులు కలగకుండా వెంటనే



చర్యలు తీసుకున్నాము.జిల్లాలో రహదారి సౌకర్యాల పునరుద్ధరణ చర్యలలో భాగంగా పలు మార్గాలలో తాత్కాలిక మరమ్మతు పనులు కొనసాగుతున్నాయి. నర్సాపూర్ %-% జి, కుప్టీ రోడ్ పై తాత్కాలిక పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయి. అలాగే అల్లంపల్లి రోడ్ కడెం మండల పరిధిలో రహదారి పునరుద్ధరణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. అదేవిధంగా తానూర్ మండలంలోని తానూర్ నుండి ముగ్గీ రహదారి పై వరదల నష్టానికి తాత్కాలిక పునరుద్ధరణ పనులు చేపట్టడం జరిగింది. సంబంధిత శాఖల అధికారులు పనులను సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో రహదారులు శాశ్వతంగా ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాము. అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆమె పేర్కొన్నారు. అలాగే, ఇకపై వర్షాల ప్రభావంతో రహదారులు దెబ్బతిన్న చోట్ల వెంటనే స్పందించి మరమ్మత్తులు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యమైన రహదారులకు పర్మనెంట్ రోడ్ల రిపేర్ ప్రణాళికలు సిద్ధం చేయడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నాణ్యతపై తనిఖీలు. మాన్సూన్ సీజన్‌కు ముందే రహదారుల పరిస్థితి సమీక్షించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.జిల్లా ప్రజల రవాణా సమస్యలు తొలగించడమే లక్ష్యమని, రోడ్ల మరమ్మత్తు పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# ప్రధాని మోడీ జన్మదిన వేడుకల్లో భాగంగా స్వచ్ఛ భారత్

## బిజెపి పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్






**వేములవాడ సెప్టెంబర్ 19 (తెలంగాణ సేన) :** ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా వేములవాడ పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు ప్రైమరీ స్కూల్ వద్ద పరిసరాలను శుభ్రపరిచారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు రాపిల్లి శ్రీధర్ మాట్లాడుతూ ..భారత ప్రధాని పుట్టినరోజు గాంధీ అడుగుజాడల్లో జరుపుకోవాలనే పిలుపునిచ్చారు. అందులో భాగంగానే స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టామని, ప్రధాని మోడీ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండి దేశాన్ని నడిపించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో కోలా కృష్ణస్వామి, రేగుల మల్లికార్జున్, పిన్నింటి హ్యాన్మండ్లు, బిళ్ళ కృష్ణ, గుడిసె మనోజ్ కుమార్, కొన్నాల రఘుపతి, దాసరపు నాగరాజు, రేగుల రాజ్‌కుమార్, మల్లేశం యాదవ్, నేరెళ్ల సాయి, రేగుల శ్రీకాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మోదీ బర్త్‌డే ఫ్లెక్సీ చింపివేత.. పోలీసులకు బిజెపి ఫిర్యాదు

**వేములవాడ, సెప్టెంబర్ 19 (తెలంగాణ సేన) :** ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన సందర్భంగా వేములవాడ పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని గుర్తుతెలియని వ్యక్తులు చించేశారు. కోరుట్ల బస్‌స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని బ్లేడ్‌తో ఉద్దేశపూర్వకంగా చింపివేయడంతో బిజెపి కార్యకర్తల్లో ఆగ్రహం వ్యక్తమైంది.ఈ ఘటనపై పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా








ఆయన మాట్లాడుతూ..కేంద్ర మంత్రి బండి సంజయ్ అడుగుజాడల్లో శాంతియుతంగా పార్టీ కార్యక్రమాలు కొనసాగిస్తున్న తరుణంలో చేతకాని వెధవలు రాజకీయంగా ఎదుర్కోలేక చిల్లర పనులకు పాల్పడుతున్నారనీ మీ ఆగడాలను ప్రజలు గ్రహిస్తున్నారని..మళ్లీ ఇలాంటి సంఘటనలు జరిగితే తీవ్రంగా ఎదుర్కొంటామని హెచ్చరించారు.ఫిర్యాదులో పిన్నింటి హనుమాన్లు, బిల్ల కృష్ణ, మల్లేశం యాదవ్, గుడిసె మనోజ్, రేగుల రాజు, నేరెళ్ల సాయి, కీసర యశ్వంత్, కోలా మారుతి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి యోగ పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే, బైంసా సబ్ కలెక్టర్






**బాసర:సెప్టెంబర్ 19:తెలంగాణ సేన న్యూస్ :** ఇటీవల నిర్మల్ జిల్లా కేంద్రం లో రాష్ట్ర స్థాయి యోగా పోటీలు జరుగగా బాసర లోని నాగభూషణం విద్యాలయానికి చెందిన డి. అవినాష్ (ముధోల్ ) జి. మనీష్ ( బిద్రెల్లి)లు ఈ నెల 28 న నిర్వహించే జాతీయ స్థాయి యోగా పోటీలకు ఎంపికయ్యారు.. ఈ సందర్భంగా వీరిని శుక్రవారం భైంసా లోని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత త్ కుమార్ అభినందించి, శాలువాతో సన్మానించారు. జాతీయ స్థాయి యోగా పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. అదే విధంగా రాష్ట్ర స్థాయి లో ఎం. చరణ్ సెకండ్ ప్లేస్, బి. సాయి, థర్డ్ ప్లేస్ సి. హెచ్. అవంతి థర్డ్ ప్లేస్.. తానూర్ వివేకానంద పాఠశాల విద్యార్థి బి. పార్థు, గౌతమి హైస్కూల్ కు చెందిన జి కేశవ్, ల ను అభినందించారు.కార్యక్రమం లో యోగ టీచర్ మల్లేష్, ప్రధానోపాధ్యాయులు బాబురావ్, ఉపాధ్యాయులు జి. విశాంత్, రవీందర్,బిజెపి భైంసా మండల అధ్యక్షురాలు సిరం సుష్మరెడ్డి, సీనియర్ నాయకులు సాంప్లీ రమేష్, చిన్నారెడ్డి పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సేవా పక్షం కార్యక్రమం



**చందుర్తి,సెప్టెంబర్ 19 (తెలంగాణ సేన) :** భారత ప్రధాని గౌరవ శ్రీ నరేంద్ర మోడీ 75 వ జన్మదిన పురస్కరించుకుని రాష్ట్ర మరియు జిల్లా పార్టీ పిలుపుమేరకు చందుర్తి మండలం మల్యాల గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మొకిలే విజేందర్ గారి ఆధ్వర్యంలో సేవ పక్షం (సేవ పక్వాడా) కార్యక్రమం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించి మొక్కలు నాటాడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల ఉపాధ్యక్షులు లోకోజి సతీష్. మట్కా మల్లేశం.సీనియర్ నాయకులు పత్తిపాక శ్రీనివాస్. చిలుమల హనుమయ్య చారి. దళిత మోచం మండల అధ్యక్షులు పాటి సుధాకర్. మండల కార్యదర్శి కొక్కుల నరేష్. యువ మోచ మండల అధ్యక్షులు మోత్కుపల్లి రాజశేఖర్. నాయకులు బోరిగయా తిరుపతి. బూత్ అధ్యక్షులు జలగం శ్రీనివాస్. తోట శంకర్. దుర్శట్టి రాజు. మూడపల్లి ముఖేష్. కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# కలెక్టర్ పై చర్యలు తీసుకోవాలని ఏ ఎస్ పి కి ఫిర్యాదు చేసిన బీసీ నాయకులు




**వేములవాడ, సెప్టెంబర్ 19 (తెలంగాణ సేన) :** రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ పై చర్యలు తీసుకోవాలని నిరసనలు కొనసాగుతున్నాయి. వేములవాడ పట్టణంలో బీసీ సంఘాల అధ్వర్యంలో కలెక్టర్ తీరుపై నిరసన వ్యక్తం చేశారు.హాజరైన అన్ని బీసీ కుల సంఘాల ప్రతినిధులు హాజర య్యారు.కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పై చర్యలు తీసుకోవాలని వేములవాడ అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి కి బీసీ సంఘాలు పిర్యాదు చేశారు. బీసీ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ కాబట్టి అవమానించాడని , ప్రజలచే ఎన్నుకోబడిన నాయకుడి కి ప్రోటోకాల్ పాటించక పోవడం పై తన ఉద్దేశ్యం ఏంటో చెప్పాలని అన్నారు. ఉన్నత స్థాయిలో ఉండి కూడా బాధ్యతా రహితంగా కలెక్టర్ వ్యవహరించాడన్నారు. ప్రభుత్వం వెంటనే కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇవ్వాళ అగ్రకుల ఆదిపత్యం అనేది బీసీ ఎమ్మెల్యే పై చూపించారని ఫైర్ అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులూ పోలాస నరేందర్ , బొజ్జ కనకయ్య , నేరెళ్ల తిరుమల్ గౌడ్ , ఇప్పపూల అజయ్ , సాగరం వెంకటస్వామి , ఫీర్ మహ్మద్ , సంద్రగిరి శ్రీనివాస్ , చిలుక రమేష్, తోట రాజు తదితరులు ఉన్నారు.

# గుండం ప్రయాణికుల తీరనున్న కష్టాలు

## మంత్రి సీతక్క ఆదేశాల మేరకు బస్సు సౌకర్యం





**కొత్తగూడ తెలంగాణ సేన : మహబూబాబాద్ జిల్లా :** కొత్తగూడ మండల కేంద్రం కు గుండంపల్లి మోకాళ్ళపల్లి మొండ్రాయి గూడెం తిమ్మాపూర్ ఎంచగూడ పరిసర ప్రాంతాల్లో అభివృద్ధి పనులు జరుగుతుండడంతో గత కొన్ని నెలలుగా బస్సు సౌకర్యాన్ని నిలిపివేశారు ప్రయాణికుల కష్టాలను చూసి చలించిన కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి %ఆ% క్లస్టర్ బిట్ల శ్రీనివాస్ నేడు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క కు ప్రయాణికుల కష్టాలను వివరించారు వెంటనే సీతక్క ఆదేశాల మేరకు నేడు నర్సంపేట ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి తో.. ప్రయాణికుల కష్టాలను పరిస్థితులను వివరించడం జరిగింది రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క స్వయంగా డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి తో ఫోన్లో మాట్లాడి ఆదేశాలు ఇవ్వడంతో సానుకూలంగా స్పందించి రెండు రోజుల్లో రహదారులను పరిశీలించి తప్పకుండా అశోక్ నగర్ వయా దబిడిపేట, గుండం గుడి తండా తిమ్మాపూర్ గుండంపల్లి మోకాలపల్లి వరకు బస్సు సౌకర్యాన్ని కల్పిస్తామని హామీ ఇచ్చారు.వెంటనే స్పందించిన మంత్రి సీతక్కకు డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి కి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపిన బిట్ల శ్రీనివాస్.

## శ్రీశైలం మల్లన్న ఆలయానికి భారీగా ఆదాయం.. 29రోజుల్లో రూ.3.46కోట్లు..!



భ్రమరాంబ మల్లికార్జున స్వామివారి ఆలయానికి రూ.3.46కోట్ల ఆదాయం సమకూరింది. హుండీలను గురువారం లెక్కించారు. గత 29 రోజుల్లో రూ.3,46,96,481 నగదు రూపేణ ఆదాయం లభించిందని ఈవో శ్రీనివాసరావు తెలిపారు. శ్రీశైలం : భ్రమరాంబ మల్లికార్జున స్వామివారి ఆలయానికి రూ.3.46కోట్ల ఆదాయం సమకూరింది. హుండీలను గురువారం లెక్కించారు. గత 29 రోజుల్లో రూ.3,46,96,481 నగదు రూపేణ ఆదాయం లభించిందని ఈవో శ్రీనివాసరావు తెలిపారు. అదే సమయంలో హుండీలో 131 గ్రాముల 300 మిల్లీగ్రాముల బంగారం. 5 కేజీల 50 గ్రాముల వెండి సైతం కానుకగా సమర్పించారని చెప్పారు. అలాగే, 2,321 యూఎస్ డాలర్లు, 57 మలేషియా రింగిట్స్, 20 కెనెడా డాలర్లు, 567 ఖతార్ రియాల్స్, 845 యూఏఈ దిరమ్స్, 15 ఆస్ట్రేలియా డాలర్లు, 30 ఈరోస్, 165 యూకే పౌండ్స్, 100 జాంబియా క్యాచాలు, 2000 కాంగో ఫ్రాంక్స్, 90 నేపాల్ రూపీస్, 20 శ్రీలంక రూపీస్ తదితర విదేశీ కరెన్సీ నోట్లు వచ్చాయని ఆయన తెలిపారు. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘా మధ్య లెక్కింపు చేపట్టినట్లు ఈవో వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఈవో ఆర్ రమణమ్మ, పలు విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు.

## తిరుమల వెంకన్న సాలకట్ల బ్రహ్మోత్సవాలు.. 4వేల మంది పోలీసులతో భారీ భద్రత..!



కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాలు ఈ నెల 24 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ ఉత్సవాలు అక్టోబర్ 2న దసరా పండుగతో ముగియనున్నారు. ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు టీటీడీ ఏర్పాటు చేస్తున్నది. అదే సమయంలో పోలీసులు సైతం భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాలు ఈ నెల 24 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ ఉత్సవాలు అక్టోబర్ 2న దసరా పండుగతో ముగియనున్నారు. ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు టీటీడీ ఏర్పాటు చేస్తున్నది. అదే సమయంలో పోలీసులు సైతం భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తారని.. ఈ మేరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు తిరుపతి ఎస్పీ సుబ్బారాయుడు వెల్లడించారు. ఉత్సవాల సందర్భంగా ఆయన గురువారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి భద్రతా చర్యల గురించి వివరించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఈసారి మరింత కట్టుదిట్టంగా భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా 4వేల మంది పోలీసు సిబ్బందిని మోహరించనున్నట్లు తెలిపారు.తిరుమలలో 3వేల మంది.. తిరుపతిలో వెయ్యి మందితో భద్రతను పర్యవేక్షించనున్నట్లు సుబ్బారాయుడు పేర్కొన్నారు. అదే సమయంలో టీటీడీకి చెందిన 1500 మంది విజిలెన్స్ సిబ్బంది సైతం క్షేత్రస్థాయిలో సేవలందిస్తారని టీటీడీ ముఖ్య భద్రత అధికారి మురళీకృష్ణ తెలిపారు. తిరుమల, తిరుపతిలోని వ్యూహాత్మక ప్రదేశాల్లో 4వేల సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి.. పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో కీలక ఘట్టమైన గరుడ సేవ రోజున భక్తుల రద్దీ అధికంగా ఉంటుందని.. ఆ రోజున తిరుమల ఘాట్ రోడ్లపై ద్విచక్ర వాహనాల రాకపోకలను నిషేధించనున్నట్లు ఎస్పీ వెల్లడించారు. భక్తులు వ్యక్తిగత ఆర్టీసీ బస్‌లను ఉపయోగించాలని ఆయన సూచించారు. భక్తుల సౌకర్యార్థం, తిరుపతిలో ఐదు ముఖ్య ప్రాంతాల్లో భారీ పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల కోసం ఆక్టోపస్, ఎన్‌డీఆర్ఎఫ్ వంటి ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచామని వివరించారు.

## పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ షురూ.. ఆ ఆరుగురికి మరోసారి నోటీసులు పంపిన స్పీకం



ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణకు అసెంబ్లీ స్పీకర్ ట్రయల్ మొదలు పెట్టారు. ఇందులో భాగంగా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఆరుగురు ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ ఫిర్యాదు దారులకు స్పీకర్ నోటీసులు పంపించారు. హైదరాబాద్: పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణకు అసెంబ్లీ స్పీకర్ ట్రయల్ మొదలు పెట్టారు. ఇందులో భాగంగా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఆరుగురు ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ ఫిర్యాదు దారులకు స్పీకర్ నోటీసులు పంపించారు. పార్టీ మార్పునకు సంబంధించి మరిన్ని వివరాలు కావాలని కోరారు. నోటీసులు అందుకున్నవారిలో బీఆర్ఎస్‌లో గెలిచి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఉన్నారు.కాగా, ఈ ఆరుగురు ఎమ్మెల్యేలకు స్పీకర్ గతంలో పంపిన నోటీసులకు ఇప్పటికే సమాధానాలు ఇచ్చారు. అయితే వాటికి బీఆర్ఎస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేలు జగదీశ్‌రెడ్డి, కేపీ వివేకానంద, చింతా ప్రభాకర్ అసెంబ్లీ జాయింట్ సెక్రటరీ ఉపేందర్‌రెడ్డికి గత సోమవారం రీజాయిండర్లు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కండువా కప్పుకున్న పది మంది ఎమ్మెల్యేలు ఎన్నిచేసినా తప్పించుకోలేరని, ప్రజల దృష్టిలో వారంతా దొరికిపోయిన దొంగలు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి మూటలతో దొరికి తప్పించుకున్నరు.. మేము తప్పించుకోలేమా? అని పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు అనుకుంటున్నరు. ఇకడ తప్పించుకున్నా కోర్టు ముందు వీరు తప్పించుకోలేరు. వీరి నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు బీఆర్ఎస్ ఫిర్యాదు దారులకు స్పీకర్ నోటీసులు పంపించారు. పార్టీ మార్పునకు సంబంధించి మరిన్ని వివరాలు కావాలని కోరారు. నోటీసులు అందుకున్నవారిలో బీఆర్ఎస్‌లో గెలిచి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే రావడం ఖాయం. వారికి రాజకీయ భవిష్యత్తు లేకుండా ప్రజలు తీర్పు చెప్పడం ఖాయమని హెచ్చరించారు

## రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చిన ఇళ్లస్థలాలను రద్దు చేసే అధికారం ఎవరు ఇచ్చారు? చంద్రబాబుకు వైఎస్ జగన్ సూటి ప్రశ్న ?



వైసీపీ హయాంలో అక్క చెల్లెమ్మలకు రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చిన ఇళ్లస్థలాలనురద్దు చేసే అధికారం మీకు ఎవరు ఇచ్చారని ఏపీ సీఎం చంద్రబాబుకు వైసీపీ అధినేత వైఎస్ జగన్‌ప్రశ్నించారు. అమరావతి : వైసీపీ హయాంలో అక్క చెల్లెమ్మలకు రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చిన ఇళ్లస్థలాలనురద్దు చేసే అధికారం మీకు ఎవరు ఇచ్చారని ఏపీ సీఎం చంద్రబాబుకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ప్రశ్నించారు. ఈ మేరకు ట్విట్టర్‌లో ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. పేదలకుఇళ్లు కట్టుకునేలా అండగా నిలబడాల్సింది పోయి, వాటిని లాక్కొవడం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మీకు అధికారం ఇచ్చింది పేదలపై కత్తికట్టడానికా? వారి సొంతింటి కలలను నాశనం చేయడానికా? మీది పేదలకు ఏదైనా ఇచ్చే ప్రభుత్వం కాదని, వారికి అందుతున్నవాటిని తీసివేసే రద్దుల ప్రభుత్వమని మండిపడ్డారు. మీరు పేదల వ్యతిరేకి అని మరోసారి నిరూపణ అయ్యిందని ఆరోపించారు.మీ హయాంలో ఇళ్ల పట్టాలూ ఇవ్వక, ఇళ్లూ కట్టించక పేదలుఎంతోమంది నిరాశ్రయులుగా మిగిలిపోయారని విమర్శించారు. కాని తాము వారి సొంతింటి కలను నిజం చేసేలా ‘ పేదలందరికీ ఇళ్లు’ కార్యక్రమం కింద 71. 8 వేల ఎకరాల్లో 31.19 లక్షల పట్టాలను అక్కచెల్లెమ్మలకు ఇచ్చి, వారి పేరుమీదే రిజిస్ట్రేషన్ చేయించామని, ఇందులో కొనుగోలుకే రూ.11,871 కోట్లు ఖర్చుచేశామని పేర్కొన్నారు . ఇళ్లపట్టాలకోసం, ఇళ్లకోసం ధర్నాలు, ఆందోళనలు తమ ఐదేళ్లకాలంలో కనిపించకపోవడమే చిత్తశుద్ధికి నిదర్శనమని వెల్లడించారు.వైసీపీ హయాంలో 21.75 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని శాంక్షన్ చేయించి, మొదలుపెట్టడం ద్వారా ఏకంగా 17,005 కాలనీలు ఏర్పడ్డాయి. కోవిడ్‌లాంటి సంక్షోభాలను ఎదుర్కొంటూ అనతి కాలంలోనే ఇందులో 9 లక్షలకుపైగా ఇళ్ల నిర్మాణాన్ని పూర్తిచేశాం. అక్టోబరు 12, 2023న ఒకేసారి 7,43,396 ఇళ్లను ప్రారంభించి చరిత్రాత్మక ఘట్టాన్ని ఆవిష్కరించాం. చంద్రబాబు మీ జీవితంలో ఎప్పుడైనా ఇలా చేయగలిగారా? అలా చేయకపోగా ఇప్పుడు మిగిలిన ఇళ్ల నిర్మాణాన్ని ఎందుకు నిలిపేశారు? ఇది పేదల ఆశలను వమ్ము చేయడం కాదంటారా? అంటూ ప్రశ్నించారు.అధికారంలోకి వచ్చి 16, 17 నెలల కాలంలో పేదలకు ఇళ్ల విషయంలో మీ పనితీరు సున్నా అని వ్యాఖ్యనించారు. చెత్తగా పరిపాలిస్తూ పేదలకు ఇచ్చిన ఇళ్లపట్టాలను లాక్కొవడం దుర్మార్గమని, దీన్ని మేం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని జగన్ స్పష్టం చేశారు. పేదలకొరకు అవసరమైతే న్యాయపోరాటాలు చేస్తామని, వారికి అండగా నిలబడతామని అన్నారు. ఈ విషయంలో ధర్నాలు, నిరసనలు, ఆందోళనలకు సిద్ధం కావాలని వైసీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు

## హరీశ్‌రావు పిటిషన్లపై నోటీసులు జారీ



బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, సిద్దిపేట ఎమ్మెల్యే టీ హరీశ్‌రావుపై యాదగిరిగుట్ట, బాచుపల్లి పోలీస్‌స్టేషన్లలో నమోదైన కేసులపై వివరాలు ఇవ్వాలని యాదగిరిగుట్ట ఆలయ ఈవో, పోలీసులను హైకోర్టు ఆదేశించింది. కౌంటర్లు దాఖలు చేయాలని యాదగరిగుట్ట ఈవో, పోలీసులకు ఆదేశాలుబీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, సిద్దిపేట ఎమ్మెల్యే టీ హరీశ్‌రావుపై యాదగిరిగుట్ట, బాచుపల్లి పోలీస్‌స్టేషన్లలో నమోదైన కేసులపై వివరాలు ఇవ్వాలని యాదగిరిగుట్ట ఆలయ ఈవో, పోలీసులను హైకోర్టు ఆదేశించింది. యాదగిరిగుట్ట, బాచుపల్లి పోలీస్‌స్టేషన్ల పరిధిలో రెండు వేర్వేరు సంఘటనలకు సంబంధించి నమోదైన కేసులను కొట్టివేయాలని కోరుతూ హరీశ్‌రావు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లకు సంబంధించి హైకోర్టు అటు పోలీసులకు, ఫిర్యాదుదారులకు గురువారం నోటీసులు జారీ చేసింది.కరీంనగర్ పోలీసులు నమోదు చేసిన కేసును కూడా కొట్టేయాలని హరీశ్‌రావు మరో పిటిషన్ దాఖలు చేయగా, కింది కోర్టులో సవాల్ చేసుకోవాలని హైకోర్టు సూచించింది. హరీశ్ దాఖలుచేసిన మొత్తం మూడు పిటిషన్లపై హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కే లక్ష్మణ్ గురువారం విచారణ చేపట్టారు. గత ఏడాది ఆగస్టు 15లోగా రైతులకు రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిపై ఒట్టువేసి ఇచ్చిన హామీ అమలు చేయకుండా మోసం చేశారని, దేవునిపై ప్రమాణం చేసి ఇచ్చిన హామీ ఉల్లంఘన వల్ల ప్రజలకు ఎలాంటి కీడు జరగకూడదంటూ యాదగిరిగుట్ట ప్రధాన ఆలయం తూర్పు రాజగోపురం వద్ద హరీశ్‌రావు శాంతిపూజలు నిర్వహించారు.దీనిపై ఈవో భాసర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. హరీశ్ తరఫున న్యాయవాది రామవరం చంద్రశేఖర్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ, ఆలయఆవరణలోపూజలు చేయడ లో తప్పు ఏమిటో అర్థం కావడం లేదని, పూజలు చేస్తేనే కేసులు పెట్టే పరిస్థితి ఏమిటని వాపోయారు. దీనిపై కౌంటర్ దాఖలుకు గడువు కావాలని ప్రభుత్వం కోరింది. అనుమతిచ్చిన హైకోర్టు, ప్రతివాదులైన గుట్ట పోలీసులు, ఆలయ ఈవోలకు నోటీసులు జారీచేసి విచారణను అక్టోబర్ 8కి వాయిదా వేసింది.కౌంటర్లు దాఖలు చేయండి..తనను మాజీ మంత్రి హరీశ్‌రావు, ఆయన అనుచరులు బెదిరిస్తున్నారంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్‌గౌడ్ చేసిన ఫిర్యాదు ఆధారంగా బాచుపల్లిలో మరో కేసు నమోదైంది. ఈ కేసును కొట్టేయాలంటూ హరీశ్‌రావు దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ లక్ష్మణ్ విచారించారు. ఈ కేసులో ప్రతివాదులైన ఫిర్యాదుదారు చక్రధర్‌గౌడ్, బాచుపల్లి పోలీసులకు నోటీసులు జారీచేసిన న్యాయస్థానం కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించింది.ంది కోర్టుకు వెళ్లండి..సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ నాయకుడు మెట్టు సాయి చేసిన ఫిర్యాదుపై కరీంనగర్ పీఎస్‌లో దాఖలైన కేసును కూడా కొట్టివేయాలని హరీశ్‌రావు మూడో పిటిషన్ వేశారు. అయితే దీనిపై పిటిషన్‌లో జోక్యం చేసుకొనేందుకు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్ నిరాకరించారు. ఈ కేసులో ఇప్పటికే దర్యాప్తు పూర్తయిందని, చార్జిషీట్ కూడా ట్రయల్ కోర్టుకు సమర్పించామని ప్రభుత్వం చెప్పడంతో అక్కడికే వెళ్లాలని న్యాయమూర్తి సూచించారు.

## బాబు మళ్లీ ఏసేశాడు.. నేనే క్లీన్ కోహినూర్ డైమండ్.. అందుకే నన్ను ఆ మ్యూజియంలోకి రానివ్వలేదు!

**ధీరూభాయ్ అంబానీకి టెక్నాలజీ గురించి నేనే చెప్పా**


**మరోసారి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు వింత వ్యాఖ్యలు**

**నెట్టింట వైరల్.. పటాకుల్లా సెటైర్లు**



హైటెక్ సిటీ తానే కొట్టానని, కంప్యూటర్లను తానే పరిచయం చేశానని, స్మార్ట్‌ఫోన్‌లు ఈ స్థాయికి వస్తాయని ముందే ఊహించానని, ర్యాపిడో బైక్ ట్యాక్సీ సర్వీసెస్ యజమాని తండ్రిని తాను ప్రోత్సహించానని, ఆ కారణంగానే వాళ్ల కుమారుడు అభివృద్ధి చెందాడని.. ఇంకా ఇలాంటి అనేక వింత వ్యాఖ్యలతో వార్తల్లోకెక్కే ఏపీ సీఎం చంద్రబాబు తాజాగా మరోసారి హాస్యాస్పదమైన వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్, సెప్టెంబర్ 18 (నమస్తే తెలంగాణ): హైటెక్ సిటీ తానే కొట్టానని, కంప్యూటర్లను తానే పరిచయం చేశానని, స్మార్ట్‌ఫోన్‌లు ఈ స్థాయికి వస్తాయని ముందే ఊహించానని, ర్యాపిడో బైక్ ట్యాక్సీ సర్వీసెస్ యజమాని తండ్రిని తాను ప్రోత్సహించానని, ఆ కారణంగానే వాళ్ల కుమారుడు అభివృద్ధి చెందాడని.. ఇంకా ఇలాంటి అనేక వింత వ్యాఖ్యలతో వార్తల్లోకెక్కే ఏపీ సీఎం చంద్రబాబు తాజాగా మరోసారి హాస్యాస్పదమైన వ్యాఖ్యలు చేశారు. విశాఖపట్నంలో జరిగిన సీఐఐ బిజినెస్ సమ్మిట్‌లో పాల్గొన్న చంద్రబాబు మాట్లాడుతూ..‘నేనే క్లీన్ కోహినూర్ డైమండ్. అందుకే ఇంగ్లండ్‌లో కోహినూర్ డైమండ్ ఉన్న మ్యూజియంను సందర్శించేందుకు నాకు అనుమతి ఇవ్వలేదు’ అని చెప్పారు. అంతటితో ఆగకుండా ముకేశ్, అనిల్ అంబానీల తండ్రి, ప్రముఖ వస్త్రాల వ్యాపారి దివంగత ధీరూభాయ్ అంబానీకి టెక్నాలజీ గురించితానే వివరించానని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఎవరూ రాని సమయంలో తాను వెళ్లి ధీరూభాయ్‌ని కలిశానని చెప్పారు. ‘ధీరూభాయ్ ఒక కంపెనీఏర్పాటుచేయా లనుకుంటున్నానని చెప్పా రు.అప్పుడు టక్కున నేను మన రాష్ట్రంలో పెట్టాలని కోరాను. దీనికి ధీరూభాయ్.. నేను రిఫైనరీ మ్యాన్‌ను నాకు టెక్నాలజీ గురించి పెద్దగా తెలియదని అన్నారు. అప్పుడు నేను ఆయనకు టెక్నాలజీ గురించి వివరించడంతో ఇక్కడ కంపెనీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు’ అంటూ చంద్రబాబు చెప్పుకొచ్చారు. తన వ్యాఖ్యల స్ఫూర్తితో ధీరూభాయ్ ఐదు బిలియన్

## మేముండేది మూడేండ్లే.. అప్పటి వరకే రోడ్‌మ్యాప్ తయారుచేయాలన్న సీఎం



రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ నేతలు కాడిపారేశారా? ఈ ప్రభుత్వం మళ్లీ రాదని ప్రజలు ఫిక్సయినట్టుగానే, వారు కూడా మళ్లీ వచ్చేది లేదని నమ్ముతున్నారా? మంత్రులు మొదలుకొని చివరికి ముఖ్యమంత్రికి కూడా ఇదే అనుమానం వచ్చిందా? ఇటీవల వారి వ్యవహార శైలి, చేస్తున్న వ్యాఖ్యలు చూస్తుంటే ఇలాగే అనిపిస్తున్నది. నిధులు కూడా మూడేండ్లకే కేటాయిస్తామన్న రేవంత్‌రెడ్డిఎడ్యుకేషన్ పాలసీపై సమీక్షలో బయటపడ్డ మనసులో మాటవచ్చే ఎన్నికల్లో గెలవడం కష్టమమేని పరోక్ష సంకేతాలు‘మళ్లీ గెలుపు’పై ఇప్పటికే ఆశ వదులుకున్న మంత్రులుప్రభుత్వంపై రోజురోజుకూ పెరుగుతున్న ప్రజాగ్రహంహైదరాబాద్, సెప్టెంబర్ 18 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ నేతలు కాడిపారేశారా? ఈ ప్రభుత్వం మళ్లీ రాదని ప్రజలు ఫిక్సయినట్టుగానే, వారు కూడా మళ్లీ వచ్చేది లేదని నమ్ముతున్నారా? మంత్రులు మొదలుకొని చివరికి ముఖ్యమంత్రికి కూడా ఇదే అనుమానం వచ్చిందా? ఇటీవల వారి వ్యవహార శైలి, చేస్తున్న వ్యాఖ్యలు చూస్తుంటే ఇలాగే అనిపిస్తున్నది. తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. ‘మళ్లీ అధికారంలోకి వచ్చేది మేమే. రాబోయే పదేండ్లు నేనే సీఎంగా ఉంటా. 2023 నుంచి 2033 వరకు కాంగ్రెస్ అధికారంలో ఉండే బాధ్యతను నేనే తీసుకుంటా’ రేవంత్‌రెడ్డి తరుచూ చేసే వ్యాఖ్యలు ఇవి. కానీ 20 నెలల పాలన తర్వాత ఆయన స్వరం మారింది. తీవ్ర ప్రజా వ్యతిరేకత చూసిన తర్వాత అసలు విషయం బోధపడినట్లుంది.ఇప్పుడు ఆయనలో ఆ ధీమా కనిపించడం లేదు. స్టేట్ ఎడ్యుకేషన్ పాలసీ రూపకల్పనపై బుధవారం సచివాలయంలో జరిగిన సమావేశంలో సీఎం తన మనసులో మాటను బయటపెట్టారట. ‘మేముండేది మూడేండ్లే. కాబట్టి అంతవరకే రోడ్‌మ్యాప్‌ను రూపొందించండి’ అని అధికారులతో అన్నట్టు ఎన్నికల్లో కాంగ్రెస్ మరోసారి అధికారంలోకి రావడం కష్టమమేని సీఎం పరోక్షంగా ఒప్పుకున్నారా? అని అక్కడున్న అధికారులు చర్చించుకున్నారట. పదేండ్లు నేనే సీఎంగా ఉంటాన్న వ్యక్తి, 20 నెలలకే మాట మార్చడానికి ప్రజావ్యతిరేకతే కారణమని కాంగ్రెస్ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి.ప్రతి రంగంలోనూ వైఫల్యంఆరు గ్యారెంటీలు, పంచ రంగుల మ్యానిఫెస్టోతో రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ బుట్టలో వేసుకున్నదన్న అభిప్రాయం ఉన్నది. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను నెరవేర్చలేక సతమతం అవుతున్నది. ఆ రంగం, ఈ రంగం అనే తేడాలేకుండా అన్నింటా విఫల ముద్ర వేసుకుంటున్నది. అరకొర రుణమాఫీతో రైతులు ఆగ్రహంగా ఉన్నారు. రైతుభరోసా ఇచ్చామని చెప్తున్నా, ఎగ్గొట్టిందే ఎక్కువ. వడ్లను కొనకపోవడంతో రైతులు మిల్లర్లకు అమ్ముకోవాల్సి వచ్చింది. హైడ్రాతో రియల్ ఎస్టేట్ కుదేలైంది. ఏ పని జరగాలన్నా అన్ని స్థాయిల్లో కమీషన్లు ఇవ్వాలన్న పరిస్థితి దాపురించింది.మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించినా, బస్సులు తగ్గించడంతో మహిళలు బస్సుల్లో తన్నుకోవాల్సిన పరిస్థితి. రూ. 500కే గ్యాస్ పథకం అటకెక్కింది. గ్రూప్-1 పరీక్షలపై హైకోర్టు తీర్పు సర్కారుకు చెంపపెట్టుగా తయారైంది. ఇస్తామన్న రెండు లక్షల ఉద్యోగాలేవని నిరుద్యోగులు ధర్నాలు చేస్తున్నారు. డిమాండ్ల సాధనకు ఉద్యోగులు పోరుబాట పట్టారు.ఆరోగ్యశ్రీ బకాయిల కోసం దవాఖాన్లను బంద్ పెట్టాల్సి వచ్చింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసం విద్యాసంస్థలు బంద్‌కు పిలుపునియ్యాల్సి వచ్చింది. ఫుడ్ పాయిజన్లు, రైతుల ఆత్మహత్యలతో రాష్ట్రం అట్టుడుకుతున్నది. తాజాగా యూరియా కొరత ఇటు రైతులకు, అటు ప్రభుత్వానికి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నది. 20 నెలలకే పరిస్థితి ఇలా ఉంటే మరో మూడేండ్లు ఎట్లా భరించేదంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు.మంత్రుల్లో జిల్లాలో ఓ ఒక అడుగు ముందుకు వేసి రాష్ట్రంలోని యువత తిరగబడి నేపాల్ తరహాలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కూల్చేస్తారని హెచ్చరించారు. యువతతో పెట్టుకున్న ప్రభుత్వాలేవీ మనుగడ సాగించలేవని పేర్కొన్నారు. మిగతా మెజార్టీ మంత్రుల్లోనూ మరోసారి అధికారంలోకి రాలేమనే భావన బలంగా నాటుకుపోయిందని సచివాలయ వర్గాలు పేర్కొంటున్నాయి.మళ్లీ ఓటేసేదే లేదుఈ ప్రభుత్వానికి మరోసారి ఓటేసేదే లేదని మహిళలు, ఉద్యోగులు, యువత, విద్యార్థులు తెగేసి చెప్తున్నారు. తాజాగా నిద్రాహారాలు మాని యూరియా లైన్లలో పడిగాపులుగాస్తున్న రైతులు ప్రభుత్వానికి శాపనార్థాలు పెడుతున్న సంగతి తెలిసిందే. ఎట్టిపరిస్థితుల్లోనూ మరోసారి ఓటేసేది లేదని చెప్తున్నారు. ‘మళ్లీ అధికారంలోకి వచ్చేది లేదని మా వాళ్లకు అర్థమైంది. అందుకే కీలక నేతలంతా విధులు పక్కనబెట్టి, సంపాదన వెనుకపడ్డారు’ అంటూ కాంగ్రెస్ వర్గాల్లోనే చర్చ జరుగుతున్నది. ఈ పరిణామాలన్నింటితో రేవంత్‌రెడ్డి రాగం కూడా మారినట్టు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పదేండ్లు నేనే సీఎం అన్న నోటితోనే కాంగ్రెస్‌ది మరో మూడేండ్ల ముచ్చటే అని చెప్పుకోవాల్సిన పరిస్థితికి దిగజారినట్టు చెప్తున్నారు.

## బాత్‌రూమ్‌లో కూర్చొని రీల్స్ స్క్రోల్ చేస్తున్నారా?.. వెంటనే ఆపలేదో.. మీ బాడీ షెడ్డుకే!



సోషల్ మీడియా అందుబాటులోకి వచ్చాక పిల్లల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరూ ఫోన్‌లకే అతుక్కుపోతున్నారు. ఉదయం లేచినప్పటి నుంచి రాత్రి పడుకునేదాకా.. సోషల్ మీడియా ప్రపంచంలోనే బ్రతికేస్తున్నారు. కొంతమందైతే బాత్‌రూమ్‌లోనూ ఫోన్ చూస్తూ గంటల తరబడి కూర్చుంటున్నారు. కానీ ఇలా ఎక్కువ సమయం బాత్రూమ్‌లో రీల్స్ చూస్తూ ఉడడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం. టెక్నాలజీ రోజురోజుకూ పెరుగుతోంది. మన జీవనశైలి కూడా అంతే. స్మార్ట్‌ఫోన్‌లు జీవితంలో ఒక ముఖ్యమైన భాగంగా మారాయి. కొంతమందైతే బాత్‌రూమ్‌లోనూ ఫోన్ చూస్తూ గంటల తరబడి కూర్చుంటున్నారు. ఈ అలవాటు చాలా మందికి రోజువారీ దినచర్యగా మారింది. ఇప్పుడు ఈ అలవాటు పెద్ద ప్రభావం చూపకపోయినా.. కాలక్రమేణా, తీవ్రమైన ఆరోగ్య పరిణామాలను కలిగిస్తుంది. ఇది మీ ప్రేగుల ఆరోగ్యాన్ని నాశనం చేయడమే కాకుండా హేమోరాయిడ్ల ప్రమాదాన్ని పెంచుతుంది. టాయిలెట్‌లో మీరు ఫోన్‌ను ఉపయోగించడం వల్ల ఇంకా ఎలాంటి సమస్యలు వస్తాయో చూద్దాం. ఎయిమ్స్, హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్‌లలో శిక్షణ పొందిన గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ సౌరభ్ సేథి ప్రకారం.. టాయిలెట్‌లో కూర్చుని స్మార్ట్‌ఫోన్‌లను ఉపయోగించే వారికి హెమోరాయిడ్స్ వచ్చే అవకాశం 46% ఎక్కువగా ఉన్నట్టు ఆయన తెలిపారు. ఇందుకు ప్రదాన కారణం ఎక్కువసేపు ఒకే స్థితిలో కూర్చోవడమే అంటున్నారు నిపుణులు. అధిక పీడనం వల్ల మలద్వారం, పురీషనాళంలోని సిరల్లో వాపు వస్తుందని.. ఇది మూలవ్యాధికి వచ్చే అవకాశాన్ని పెంచుతుందని ఆయన తెలిపారు. ఆహారం, వయస్సు, బరువు, శారీరక శ్రమ వంటి అనేక అంశాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత కూడా, టాయిలెట్‌లో కూర్చుని ఫోన్ ఉపయోగించడం వల్ల మూలవ్యాధి ప్రమాదంపై బలమైన ప్రభావం చూపుతుందని పరిశోధకులు చెబుతున్నారు స్మార్ట్‌ఫోన్ వినియోగదారులలో దాదాపు 37 శాతం మంది ఐదు నిమిషాల కంటే ఎక్కువ సమయం టాయిలెట్‌లో గడుపుతున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. ఐదు నిమిషాలు అంతగా అనిపించకపోవచ్చు, కానీ ఎక్కువసేపు కూర్చోవడం వల్ల అనేక మన శరీరంలోని అనే భాగాలపై నిరంతరం ఒత్తిడి పడుతుంది. ఇది కాలక్రమేనా అలవాటుగా మారినప్పుడు, అది క్రమంగా పురీషనాళంలోని సిరలను బలహీనపరుస్తుంది. మలవిసర్జన సమయంలో ఒత్తిడికి గురికావడం అనేది మూలవ్యాధికి ఒక సాధారణ కారణమని మనని ఆయన చెబుతున్నారు. అలాగే, ఎక్కువసేపు టాయిలెట్‌లో కూర్చోవడం వల్ల రక్త ప్రసరణ దెబ్బతింటుంది, ముఖ్యంగా కాళ్లలో. డీప్ వెయిన్ థ్రాంబోసిస్ లేదా ఇప్పటికే ఉన్న ప్రసరణ సమస్యలు మరింత తీవ్రమవడానికి ఇది ఒక ప్రధాన అంశం. కాబట్టి మీరు బాత్రూంలో ఎక్కువ సమయం గడుపుతున్నట్టు అయితే వెంటనే ఈ అలవాటును మానుకోండి.

## వాషింగ్ మెషిన్ నుంచి దుర్వాసన వస్తుందా? ఖర్చు లేని చిట్కా..



వాషింగ్ మెషిన్ అనేది ఇప్పుడు మన దైనందిన జీవితంలో ఒక భాగం. అయితే, కొన్నిసార్లు అందులో నుంచి వచ్చే దుర్వాసన మన దుస్తులకూ అంటుకుని ఇబ్బంది పెడుతుంది. దీనిని వదిలించుకోవడానికి చాలామంది రసాయన ఆధారిత క్లీనర్లను ఉపయోగిస్తారు. కానీ, మన ఇంట్లో దొరికే కేవలం రెండు సాధారణ వస్తువులతో ఈ సమస్యను సులభంగా పరిష్కరించుకోవచ్చు. అవేంటో చూద్దాం.. నేడు చాలా ఇళ్లలో వాషింగ్ మెషిన్ ఒక ముఖ్యమైన వస్తువుగా మారిపోయింది. ప్రతి వారం 3-4 సార్లు దీనిని ఉపయోగిస్తాం. తరచుగా శుభ్రం చేయకపోతే లేదా వాడే నీరు శుభ్రంగా లేకపోతే దీనిలో దుర్వాసన వస్తుంది. ఆ వాసన దుస్తులకు కూడా అంటుకుంటుంది. ఈ పరిస్థితిని నివారించడానికి వాషింగ్ మెషిన్‌ను శుభ్రం చేయడం అవసరం. దీనికి ఎక్కువ ఖర్చు పెట్టాల్సిన పని లేదు. కొన్ని సులభమైన చిట్కాలతో ఈ సమస్యను పరిష్కరించవచ్చు.

**కావాల్సిన వస్తువులు:** పటిక 1 ముక్క, నిమ్మకాయ తొక్కలు 4, నీరు 2 లీటర్లు.


**తయారీ విధానం:**

ముందుగా, 2 లీటర్ల నీటిని బాగా మరిగించాలి. నీరు మరిగిన తర్వాత, పటికను పొడి చేసి అందులో కలపాలి. నిమ్మకాయ తొక్కలు కూడా అందులో వేయాలి. ఈ మిశ్రమాన్ని 15 నిమిషాల పాటు మరిగించాలి. నీరు సువాసన వస్తున్నప్పుడు స్టవ్ ఆపివేసి, 15 నిమిషాలు మూతపెట్టి అలాగే ఉంచాలి. ఆ తర్వాత, ఆ ద్రావణాన్ని డిటర్జెంట్ పోసే చోట, మిగిలిన దానిని వాషింగ్ మెషిన్ డ్రమ్ లోపల పోయాలి. డ్రమ్‌లో ఎలాంటి దుస్తులు ఉండకూడదు. మెషిన్‌ను 15-20 నిమిషాల పాటు నడిపించాలి. ఆ నీరు డ్రమ్‌లో ఉన్న మురికిని శుభ్రం చేస్తుంది. ఆ నీరు పూర్తిగా బయటకు వెళ్ళిన తర్వాత, మళ్ళీ 15 నిమిషాలు మంచి నీటితో మెషిన్‌ను నడిపించాలి. పూర్తయిన తర్వాత, మెషిన్‌ను ఆపివేసి, డోర్ తెరిచి గాలి తగిలేలా ఉంచాలి. డ్రమ్ ఆరిపోయిన తర్వాత, దుర్వాసన పూర్తిగా పోతుంది.

**ఈ టిప్స్ పాటించండి..**

వాషింగ్ మెషిన్ ఎక్కువ కాలం తాజాగా, శుభ్రంగా ఉండాలంటే కొన్ని చిట్కాలు పాటించాలి. ప్రతి వాష్ తర్వాత మెషిన్ డోర్‌ను కాసేపు తెరిచి ఉంచాలి. దీనివల్ల లోపల తేమ ఆరిపోయి, దుర్వాసన రాకుండా ఉంటుంది.

## ఎంతసేపు ఉడికించాలి..?



గుడ్డు సంపూర్ణ పోషకాహారంగా వైద్యులు చెబుతారు. గుడ్డులో ప్రొటీన్, అత్యవసరమైన 9 అమైనో ఆమ్లాలు, బి కాంప్లెక్స్ విటమిన్లు, డి విటమిన్ తో పాటుగా ఇతర పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అందువల్లనే వైద్యులు కూడా రోజుకో గుడ్డు తినడం ఆరోగ్యానికి మంచిదని చెబుతుంటారు. ఈ కారణంతోనే చాలా మంది బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్ లో ఉడికించిన గుడ్డును మరికొందరు ఆమ్లెట్ రూపంలో తీసుకోవడానికి ఇష్టపడుతుంటారు. మరి గుడ్లను ఎంతసేపు ఉడికించాలి..? మీకు తెలుసా..? శరీరానికి అవసరమయ్యే ప్రొటీన్లు గుడ్డులో చాలా ఎక్కువగా ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. అందుకే గుడ్డును సంపూర్ణ పోషకాహారమని నిపుణులు అంటారు. కనీసం రోజుకు ఒక్క కోడి గుడ్డు అయినా తినాలని సూచిస్తుంటారు. డైలీ ఉడకబెట్టిన గుడ్డును తినడం వల్ల ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని వైద్యులు చెబుతున్నారు. అయితే గుడ్లను ఎంతసేపు ఉడికించాలని చాలామందికి సందేహం ఉంటుంది. అయితే గుడ్డును 4 నుంచి 6 నిమిషాలు ఉడికిస్తే పై పొర లైట్ గా గట్టిపడుతుంది. లోపలి పచ్చసొన మాత్రం జిగురులా ఉంటుంది. జపాన్ లో ఇలా తింటారు. %ూశ్రీంశీ =ఝఱ% “భుజం నొప్పి.. ఫ్రోజెన్ షోల్డర్ కు ఉపశమనం కోసం ఇలా చెయ్యండి! “ ఇక గుడ్డును 7 నుంచి 9 నిమిషాల పాటు ఉడికిస్తే మీడియమ్ బాయిలింగ్ అంటారు. తెల్లసొన ఉడుకుతుంది. పచ్చసొన కొద్దిగా ఉడికి క్రీమీగా మారుతుంది. దీంట్లో ప్రొటీన్ అధికంగా ఉంటుంది. సలాడ్స్ లో అధికంగా వాడతారు. ఇక గుడ్డును 10-12 నిమిషాలు ఉడికిస్తే దాన్ని హార్డ్ బాయిలింగ్ అంటారు. దీంట్లో తెల్లసొన, పచ్చసొన పూర్తిగా ఉడుకుతాయి. అలాగే 12 నిమిషాల కంటే అధికంగా ఉడికిస్తే ప్రమాదమని వైద్యులు చెబుతున్నారు. పచ్చ సొనలో ఐరన్, సల్ఫర్ రియాక్షన్ మొదలై.. కడుపుబ్బరం, అజీర్తి సమస్యలు వస్తాయని చెబుతున్నారు

## చికెన్ లేదా మటన్ త్వరగా ఉడికి, మెత్తగా టేస్టీగా ఉండాలంటే.. ఈ చిట్కాలను పాటించండి..!



నాన్ వెజ్ ప్రియులు చికెన్, మటన్ లకు చెందిన అనేక వంటకాలను ఎంతో ఇష్టంగా తింటుంటారు. ఇంట్లో లేదా బయట ఎక్కడైనా సరే నాన్ వెజ్ వంటకాలు కనిపిస్తే నోట్లో నీళ్లూరుతుంటాయి. వీటితోపాటు చేపలు, రొయ్యల వంటి ఆహారాలను ఇష్టంగా తినే వారు కూడా ఉంటారు. అయితే బయట రెస్టారెంట్లలో తిన్నప్పుడు చికెన్, మటన్ వంటివి ఎంతో మెత్తగా ఉంటాయి. కానీ ఇంట్లో మాత్రం వీటిని వండితే అంత మెత్తగా ఉండవు. నాన్ వెజ్‌కు చెందిన ముక్కలు ఎంత మెత్తగా ఉంటే అంత టేస్టీగా ఉంటాయి. చేపలు, రొయ్యలు వంటి వాటిని ఎక్కువగా ఉడికించాల్సిన పనిలేదు. కానీ చికెన్, మటన్‌లను మాత్రం ఎక్కువ సేపు ఉడికించాల్సి ఉంటుంది. అయినప్పటికీ అవి కొన్ని సందర్భాల్లో త్వరగా ఉడకవు. అయితే ఇలాంటి సమయంలో ఏం చేయాలి.. నాన్ వెజ్ వంటకాలు త్వరగా ఉడికేందుకు పాటించాల్సిన చిట్కాలు ఏమిటి.. అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.

**మారినేషన్..**

చాలా మంది చికెన్ లేదా మటన్‌ను తమకు నచ్చిన స్టైల్‌లో వండుతారు. ఎలా వండినా, ఎంత రుచిగా ఉన్నా ముక్కలు మెత్తగా ఉంటేనే తినాలనిపిస్తుంది. ఇందుకు గాను కొన్ని చిట్కాలను పాటించాల్సి ఉంటుంది. చికెన్, మటన్ త్వరగా ఉడకాలంటే వాటిని కట్ చేసిన విధానంపై కూడా ఆధారపడి ఉంటుంది. కొందరు దుకాణదారులు కట్ చేసిన చికెన్ లేదా మటన్‌ను వండితే సుతిమెత్తగా ఉడుకుతాయి. కానీ కొన్ని అలా ఉండవు. కనుక చికెన్ లేదా మటన్‌ను కట్ చేసే విధానంపై కూడా వాటి మెత్తదనం, టేస్ట్ ఆధార పడి ఉంటాయి. మీకు చికెన్ లేదా మటన్‌ను ఇచ్చే దుకాణదారులు ఎలా కట్ చేస్తున్నారో చూడండి. దీంతో మీకు ఆ ముక్కలు ఎలా ఉడుకుతాయి అన్న అంశంపై అవగాహన వస్తుంది. అలాగే నాన్ వెజ్ వంటకాలను మారినేట్ చేయడం వల్ల వాటి మాంసం చాలా మృదువుగా మారుతుంది. అలాంటి మాంసం చాలా సులభంగా, త్వరగా ఉడుకుతుంది. పైగా టేస్టీగా కూడా ఉంటుంది. మారినేషన్‌కు వాడే పదార్థాల వల్ల మాంసం మెత్తగా మారి త్వరగా ఉడుకుతుంది. చికెన్ ను కనీసం 1 గంట పాటు, మటన్‌ను కనీసం 2 గంటల పాటు మారినేట్ చేసేలా చూడండి. దీంతో మెత్తని మాంసాన్ని ఆస్వాదించవచ్చు.

**సిట్రస్ ఆహారాలు..**


నాన్ వెజ్‌ను మారినేట్ చేసేందుకు గాను పెరుగు, మజ్జిగ, వెనిగర్, నిమ్మరసం వంటివి వాడవచ్చు. వీటిల్లో ఉండే యాసిడ్లు మాంసాన్ని మెత్తగా మారుస్తాయి. దీంతో మాంసం మెత్తగా ఉడుకుతుంది. మాంసం ఉడికేటప్పుడు అందులో పచ్చి బొప్పాయి, కివి, పైనాపిల్ వంటి వాటిని ముక్కలుగా కట్ చేసి వేయాలి. దీని వల్ల మాంసంలో ఉండే ప్రోటీన్లు సులభంగా విచ్ఛిన్నం అవుతాయి. అప్పుడు మాంసం త్వరగా ఉడుకుతుంది. అయితే వీటిని వేసిన తరువాత మాంసం ఉడకగానే వెంటనే ఆ ముక్కలను తీసేయాలి. లేదంటే మాంసం రుచి మారిపోతుంది. ఇక కొందరు వేపుడు వంటివి చేసేటప్పుడు మూతపెట్టకుండా నేరుగా వంట చేస్తారు. అలా చేయకూడదు. ముందుగా ముక్కలు బాగా ఉడికిన తరువాత వాటిని వేయించాల్సి ఉంటుంది. దీంతో ముక్కలు మెత్తగా ఉంటాయి. టేస్టీగా మారుతాయి.

**ఓవెన్ ఉంటే..**

సన్నని మంటపై పాత్రను ఉంచి దానిపై మూత పెట్టి మాంసాన్ని ఉడికించడం వల్ల కూడా మాంసం సుతిమెత్తగా మారుతుంది. మూత పెట్టి ఉడికించడం వల్ల ఆవిరి బయటకు పోదు. దీని వల్ల మాంసం త్వరగా ఉడుకుతుంది. టేస్టీగా కూడా ఉంటుంది. మీకు ఓవెన్ ఉంటే మాంసం చిదురు కాకుండా తగినంత ఉష్ణోగ్రతకు ఓవెన్ ను సెట్ చేసి మాంసాన్ని ఉడికించవచ్చు. దీని వల్ల కూడా మాంసం మెత్తగా మారుతుంది. అయితే సాధారణంగా చికెన్ త్వరగానే ఉడుకుతుంది. కానీ మటన్‌ను ఉడికించాలంటే చాలా బాగా కష్టపడాల్సి ఉంటుంది. అందువల్ల మటన్‌ను కొనేటప్పుడే లేత మటన్ ను ఎంచుకుంటే మంచిది. దీని వల్ల మటన్ త్వరగా ఉడకడమే కాకుండా రుచిగా కూడా ఉంటుంది. సులభంగా మారినేట్ అవుతుంది. హోటల్స్‌లో భారీ ఎత్తున పాత్రలను పెట్టి పెద్ద మంటతో ఉడికిస్తారు కనుక సహజంగానే మాంసం త్వరగా ఉడుకుతుంది. కానీ ఇళ్లలో వండితే మాత్రం మాంసం త్వరగా ఉడకాలన్నా, మెత్తగా మారాలన్నా ఆయా చిట్కాలను పాటించాల్సి ఉంటుంది.

## జీవితానికి వన్నెలద్దుదాం






జీవితం రంగురంగుల హరివిల్లులా ఉండాలని అందరూ కోరుకుంటారు. అయితే ఆ రంగులు మన మనసుపైనే కాదు జీవితం మీద కూడా ప్రభావం చూపిస్తాయంటే నమ్ముతారా? అవును, వివిధ వర్ణాలు మన వ్యక్తిత్వం, ఆలోచనా విధానం, ఆనందాన్ని మారుస్తాయి. దీనికి సంబంధించి ఎన్నో శాస్త్రీయ పరిశోధనలు, అధ్యయనాలు జరిగాయి. అవన్నీ కూడా రంగులు మన జీవితాన్ని ప్రభావితం చేస్తాయని తేల్చాయి. క్రోమో థెరపీ (కలర్ థెరపీ)తో మనిషిలో మార్పులు వస్తాయని నిపుణులు చెప్తున్నారు.

**కలర్ ఎఫెక్ట్..**

లివింగ్ స్పేస్: ఇల్లు, ఆఫీసు, పబ్లిక్ ప్రదేశాల్లో ఎక్కడైనా మనం ప్రశాంతతనే కోరుకుంటాం. అందువల్ల ఆయా ప్రదేశాల్లో నీలి



రంగు, ఆకుపచ్చ రంగులు ఉంటే మనసుకు హాయిగా, ఉత్సాహంగా ఉంటుందట. భోజనం చేసే చోట మాత్రం ముచ్చట్లు పెడుతుంటాం! అక్కడ ఎరుపు, నారింజ రంగులు ఉండాలని నిపుణుల మాట. వెల్ బియింగ్: కొన్నిరకాల రంగులు మనలోని సృజనాత్మకతను వెలికితీస్తాయి. అందులో ప్రధానంగా చెప్పుకోవాల్సింది పసుపు రంగు. అలాగే సోషలైజేషన్‌ను ప్రోత్సహించే క్రమంలో నారింజ రంగు ఉపయోగపడుతుందట. చదువుకునే చోట, వ్యాపార లావాదేవీలు నిర్వహించే గదిలో నీలి, ఆకుపచ్చ రంగులు పాజిటివ్ వైబ్రేషన్స్‌ను కలిగిస్తాయని పరిశోధనల్లో తేలింది. దుస్తుల్లోనూ దోస్తీ: మనసుకు నచ్చిన రంగు దుస్తులనే చాలావరకు ఎంపిక చేసుకుంటాం. అలాకాకుండా రంగుల ప్రాముఖ్యాన్ని తెలుసుకుని వేసుకుంటే, కచ్చితంగా వ్యక్తిత్వంలో మార్పు వస్తుందని నిపుణులు చెప్తున్నారు. అంతేకాదు ముదురు రంగులు కాకుండా.. కూల్ కలర్స్ ఎంపిక చేసుకుంటే మంచిదని సూచిస్తున్నారు.

**వ్యక్తిత్వంపై ప్రభావం**

ఎరుపు, నారింజ, పసుపు: ఈ కలర్స్ ఉత్సాహాన్ని కలిగిస్తాయి. మనలో ప్రేరణశక్తిని పెంచుతాయి. కానీ కొన్ని సందర్భాల్లో ఒత్తిడి, ఆకస్మిక ఆందోళనకు కూడా దారి తీస్తాయట. నీలి, ఆకుపచ్చ: ఈ రంగులు భావోద్వేగాలను స్థిరీకరిస్తాయి. ఏకాగ్ర చిత్తాన్ని కలిగిస్తాయి. మనసును ప్రశాంతపరుస్తాయి. చాలాసార్లు ఈ రంగులు అంగీకారాన్ని తెలియజేస్తాయట. నలుపు, బూడిద, గోధుమ: ఈ వన్నెలను గంభీరతకు చిహ్నంగా చెబుతారు. ఈ తరహా రంగు దుస్తులు ఎక్కువగా ధరించేవాళ్లు అంతర్ముఖంగా ఉంటారని నిపుణుల మాట. అయితే, బూడిద, గోధుమ రంగులు వేసుకున్నప్పుడు ఎదుటివ్యక్తుల నుంచి అనుకూల ప్రతిస్పందనలు వస్తాయట. ఊదా: ఈ వర్ణం ఊహ, ఆధ్యాత్మికతకు సంబంధించినదిగా చెప్తారు. కానీ ఈ రంగును ఎక్కువగా ఉపయోగించే ఆ వ్యక్తులు మానసికంగా అసౌకర్యంగా ఉన్నట్లుగా కొన్ని అధ్యయనాలు తేల్చాయి.


**క్రోమోథెరపీ..**

ఈ కలర్ థెరపీలో కొన్నిరకాల రంగులు ఉపయోగించి మానసిక ఒత్తిడి, ఆందోళన, నిద్రలేమిని తగ్గిస్తారు. దానికోసం లైట్, డెకర్, క్లాథింగ్‌లో నీలిరంగు, ఆకుపచ్చ రంగులను ఉపయోగిస్తారు. నీలిరంగు వేరేచోట్ల ప్రయోజనాలు అందించినా, స్మార్ట్ ఫోన్ల విషయంలో కీడు చేస్తుంది. స్క్రీన్ నుంచి వచ్చే బ్లూ లైట్‌ను తగ్గించుకుంటే నిద్రలేమి సమస్య తగ్గుతుంది. దీన్ని అధిగమించడానికి స్క్రీన్ టైమ్ తగ్గించడంతోపాటు బ్లూలైట్ ఫిల్టర్లు వాడటం మంచిది. ఆకుపచ్చ, నీలిరంగులు ఆందోళనను తగ్గిస్తాయి. వాకింగ్, ఫారెస్ట్ ట్రెక్కింగ్, నేచర్ బాత్ థెరపీలోనూ ఈ రంగులను ఉపయోగిస్తుంటారు.

## ఆంధ్రలో నీరాజనాలు.. తెలంగాణలో నిందలు!

పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి దాదాపు 700 కిలోమీటర్ల దూరంలో ఉన్న చిత్తూరు జిల్లా కుప్పంలోని పరమసముద్రం చెరువును కృష్ణా జలాలతో నింపుతున్న వీడియోలను ఇటీవల చూసినప్పుడు మనసుకు ఎంతో ఆహ్లాదకరంగా అనిపించింది. ఏ రైతుకైనా లేదా వ్యవసాయంతో అనుబంధమున్న ఎవరికైనా సరే ఈ దృశ్యాలు అమితానందాన్నిస్తాయి. అంతేకాదు, రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదనే భరోసా కలిగిస్తాయి. ప్రాంతంతో సంబంధం లేకుండా తెలంగాణ సరిహద్దుల నుంచి తమిళనాడు సరిహద్దు ప్రాంతంలో బీడువారిన గ్రామాల్లోని చెరువులను నింపుతూ నీళ్లు ఇంత దూరం ప్రయాణించడం ఒక మధుర ఘట్టమనే చెప్పాలి. ఈ ప్రయాణంలో కృష్ణా జలాలు మార్గమధ్యంలో అనేక జలాశయాలను నింపుతూ, కరువు ప్రభావిత రాయలసీమకు జీవం పోస్తాయి. భారతదేశ సైన్స్, టెక్నాలజీ రంగాలు, ప్రపంచ దౌత్యపరంగా గణనీయమైన పురోగతి సాధిస్తున్న ప్రస్తుత రోజుల్లోనూ వ్యవసాయానికి నీళ్లను అందించడం సాధ్యంకాని కలగానే మిగిలిపోయింది. అంతేకాదు, రైతులను పాలకులు ప్రకృతి అస్థిరతలకు వదిలేశారు. అయితే గత రెండు మూడు దశాబ్దాలను పరిశీలిస్తే, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో కృష్ణా, గోదావరి నీటిని ఉపయోగించడం లేదా మళ్లించడంలో గణనీయమైన పురోగతి కనిపిస్తున్నది. తెలంగాణలో నీటిపారుదల రంగాభివృద్ధికి అవసరమైన ప్రభుత్వ చర్యలు ఆలస్యంగా రాష్ట్ర విభజన తర్వాత ప్రారంభమయ్యాయి. అయినప్పటికీ, 2014-2023 మధ్యకాలంలో వేగం పుంజుకోవడమే కాదుబీ గోదావరి, కృష్ణా నీటిని గొప్పగా ఉపయోగించడంలో అత్యద్భుతమైన ఫలితాలను సాధించారు.

నీటిపారుదలరంగంలో ప్రభుత్వం చేపట్టిన చర్యలకు సంబంధించిన లెక్కల గురించి కాదు ఈ వ్యాసం. సోషల్ మీడియా, ప్రధాన తెలుగు మీడియా (ప్రింట్, ఎలక్ట్రానిక్) సహాయంతో రెండు తెలుగు రాష్ట్రాల్లోని నీటిపారుదల పథకాలపై వ్యాప్తి చేసిన, చేస్తున్న విరుద్ధమైన కథనాల గురించి వివరించి చెప్పడమే ఈ వ్యాసం ముఖ్యోద్దేశం. తెలంగాణలోని రైతులు, పరిశీలకుల మెదళ్లలో శాశ్వతంగా నిలిచిపోయేవి ఈ విరుద్ధ కథనాలే. ఉదాహరణకు కృష్ణా నీళ్లతో కుప్పం ప్రాంతంలోని చెరువులను నింపడం పట్ల ఏపీలో



విజయోత్సవాలు చేసుకున్నారు. దీనిపై విస్తృత ప్రచారం జరిగింది. రైతుల్లో ఉత్సాహం, అక్కడి అధికార పార్టీ కార్యకర్తల్లో ఉత్తేజాన్ని కలిగించింది ఈ ఘటన. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ఈ వార్త ఎక్కువగా ఆంధ్రప్రదేశ్ ప్రాంతానికే పరిమితమైంది. తెలంగాణ రైతులు, ముఖ్యంగా ప్రజలకు ఈ విషయం గురించి కనీస అవగాహన కూడా లేదు. తెలంగాణ వార్తాపత్రికల్లో ఈ వార్తను ప్రచురించకపోవడం, ఎలక్ట్రానిక్ మీడియాలో ఈ దృశ్యాలను చూపించకపోవడమే అందుకు కారణం. దీని వెనుక తెలంగాణ ప్రజలకు తెలియని పలు కారణాలున్నాయి. ఇందుకు విరుద్ధంగా 2023కు ముందు తెలంగాణలో ఇలాంటి అద్భుతమైన మైలురాళ్ల గురించిన వార్తలు ఈర్ష్యతోనూ, సాధ్యాసాధ్యాలపై అనుమానాలతోనూ, అసలు ఇలాంటివి అవసరమా? అనే సందేహాలతోనూ ప్రచురితమయ్యాయి. సాగునీళ్లు అన్ని ప్రాంతాల రైతులకు జీవనాడి అయినప్పుడు ఏపీలో ఎందుకు ‘జలహారతి’ ఇస్తూ ఉత్సవాలు చేసుకుంటున్నారు? తెలంగాణలో ఎందుకు నిందలు వేస్తున్నారు? వ్యయం-ప్రయోజనాల విశ్లేషణ, విద్యుత్ భారం, నదీ బేసిన్ల వెలుపల నీటిని మళ్లించడం, సంబంధిత చట్టాలు లాంటి ప్రశ్నలను ఏపీ విషయంలో చాలా అరుదుగా లేవనెత్తుతారు. కానీ, తెలంగాణ విషయంలో మాత్రం రైతుల ప్రయోజనాలను విస్మరించేందుకు కూడా సాహసిస్తున్నారు. అధికారంలో ఉన్నవారిపై ఆరోపణలు చేయడం, సర్కారుపై నిందలు వేయడం మొదలుకొని వాతావరణ మార్పుల వరకు వివిధ రకాల కథనాలను ఎలాంటి తడబాటు లేకుండా వ్యాప్తి చేస్తున్నారు.

తెలంగాణలో మీడియా కథనాల్లో సాగు విస్తీర్ణం, వరి సాగు వల్ల కార్బన్ ఉద్గారాల విడుదల గురించిన ఆందోళనలు, ఎకరం పంట పండించేందుకు అధిక సాగునీటి ఖర్చు, నీళ్లను ఎత్తిపోసేందుకు అత్యధిక విద్యుత్తు వ్యయం లాంటి అంశాలే ఎక్కువగా కనిపిస్తాయి. ఈ కథనాలు చివరికి వరిపై ఎక్కువ నీళ్లను వాడే పంటగా ముద్రవేసేంత వరకు, వరి సాగును తగ్గించాలని సూచించేంత వరకు వెళ్లాయి రాష్ట్ర విభజన జరగకపోయి ఉంటే, తెలంగాణ రైతులకు వ్యవసాయం చేయడం తెలియదని, అందువల్ల వారికి సాగునీరు అవసరం లేదని సూచించే స్థాయికీ ఈ కథనాలు వెళ్లేవి. కానీ, వాస్తవానికి ఐదేండ్లలోనే వడ్ల ఉత్పత్తిలో రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్ స్థాయికి తీసుకెళ్లిన తెలంగాణ రైతుల సామర్థ్యాన్ని ఈ ప్రపంచం చూసింది. నిజానికి తెలంగాణ రైతులు వరి సాగు చేయకుండా నిరుత్సాహపరచాలని కొంతమంది మేధావులుగా చెప్పుకొనేవారు ప్రయత్నించారు. డయాబెటిస్ కారణంగా ప్రజలు అన్నం తినడం లేదని, అందువల్ల తెలంగాణ రైతులకు సాగునీరు అందించే ప్రయత్నాలు అనవసరమని ప్రచారం చేశారు. ప్రధాన మీడియా సంస్థల మద్దతు ఉంటే ఎలాంటి నెరేటివ్‌ను అయినా సులువుగా ప్రచారం చేయవచ్చని అనడానికి ఇదే నిదర్శనం. పండించిన ధాన్యాన్ని పూర్తిగా వినియోగించే ఇతర మార్గాలను ప్రభుత్వం వెతకాలే తప్ప, వరి సాగు చేయవద్దని చెప్తారా? అని తెలంగాణ రైతులు ఇప్పుడు ప్రశ్నిస్తున్నారు. పప్పు, కూరగాయలు, పండ్ల వంటి పంటలకూ వరికి ఇచ్చినట్టే మద్దతిస్తే, రైతులు ఇతర పంటలు పండించేందుకు సంకోచించరు.

ఇక అసలు విషయానికి వస్తే, ఏపీలో సాగునీటి కోసం అక్కడి ప్రభుత్వం చేపట్టిన చర్యలు, తొలి తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న చర్యలకు మధ్య వ్యత్యాసాలేమీ లేవు. ఈ రెండు రాష్ట్రాలు కరువు పీడిత ప్రాంతాలకు నీళ్లను తీసుకెళ్లేందుకు కష్టపడుతున్నాయి. అయితే, ఈ సారూప్యత ఇక్కడితోనే ముగుస్తుంది. ఈ నేపథ్యంలో తెలంగాణ రైతులు మూడు కీలకమైన అంశాలను లేవనెత్తుతున్నారు. మొదటిది, తమ రాష్ట్రంలోని ప్రాజెక్టుల కోసం శ్రీశైలం జలాశయం నుంచి ‘వరద లేదా మిగులు’ జలాలను ఉపయోగిస్తున్నామని ఏపీ చెప్తున్నది. కానీ, తెలంగాణ రైతులు ఈ వాదనను ఖండిస్తున్నారు.

# అదానీకి సెబీ క్లీన్‌చిట్..
# హిండెన్‌బర్గ్ ఆరోపణల్లో నిజం లేదని స్పష్టీకరణ





అమెరికా షార్ట్-సెల్లర్ హిండెన్‌బర్గ్ రిసెర్చ్.. అదానీ గ్రూప్, దాని అధినేత గౌతమ్ అదానీపై చేసిన సంచలన ఆరోపణల్ని భారతీయ క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ తోసిపుచ్చింది. ఈ వ్యవహారంలో గౌతమ్ అదానీగానీ, ఆయన గ్రూప్ సంస్థలుగానీ ఎలాంటి అవకతవకలకు పాల్పడలేదని, అందుకు తగ్గ ఆధారాలేవీ లేవంటూ గురువారం క్లీన్‌చిట్ ఇచ్చింది. చర్యలు, జరిమానా లేనట్టే!అమెరికా షార్ట్-సెల్లర్ హిండెన్‌బర్గ్ రిసెర్చ్.. అదానీ గ్రూప్, దాని అధినేత గౌతమ్ అదానీపై చేసిన సంచలన ఆరోపణల్ని భారతీయ క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ తోసిపుచ్చింది. ఈ వ్యవహారంలో గౌతమ్ అదానీగానీ, ఆయన గ్రూప్ సంస్థలుగానీ ఎలాంటి అవకతవకలకు పాల్పడలేదని, అందుకు తగ్గ ఆధారాలేవీ లేవంటూ గురువారం క్లీన్‌చిట్ ఇచ్చింది. ఈ మేరకు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) సవివరంగా రెండు వేర్వేరు ఆదేశాలనుజారీచేసింది. ఉల్లంఘనలు జరగలేదు'అదానీ గ్రూప్, గౌతమ్ అదానీలు ఇన్‌సైడర్ ట్రేడింగ్, మార్కెట్ మ్యానిపులేషన్, పబ్లిక్ షేర్‌హోల్డింగ్ నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడ్డారంటూ హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలు మా సమగ్ర దర్యాప్తులో నిజం కాదని తేలింది' అంటూ సెబీ స్పష్టం చేసింది. కాగా, 2023 జనవరిలో అదానీ గ్రూప్‌నకు వ్యతిరేకంగా హిండెన్‌బర్గ్ ఓ సంచలన నివేదికను విడుదల చేసిన విషయం తెలిసిందే. స్టాక్ మార్కెట్లలో నమోదైన అదానీ పవర్ లిమిటెడ్, అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్‌లకు వివిధ అదానీ గ్రూప్ సంస్థలకు మధ్య నిధుల బదిలీకి అడికార్ప్ ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్, మైల్‌స్టోన్ ట్రేడ్‌లింక్స్ ప్రైవేట్ లిమిటెడ్, రెహ్వార్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్‌లను అక్రమ మార్గాలుగా వినియోగించారని హిండెన్‌బర్గ్ ఆరోపించిన సంగతి విదితమే. అయితే ఈ అంశంలో సెబీ సమాచార వెల్లడి నిబంధనల్ని, మరే ఇతర రెగ్యులేషన్లను మీరినట్టు ఎక్కడా కనిపించలేదని సెబీ బోర్డ్ సభ్యుడు కమలేష్ సీ వర్ష్నే చెప్తున్నారు. మదుపరులను అదానీ గ్రూప్ తప్పుదారి పట్టించిందనడానికీ ఎలాంటి రుజువుల్లేవన్నారు. కాబట్టి ఈ కేసులో అదానీ సంస్థలపైగానీ, వాటిలోని ఉద్యోగులపైగానీ చర్యలు తీసుకోవాల్సిన లేదా జరిమానాలు వేయాల్సిన అవసరం లేదన్న నిర్ణయానికి సెబీ వచ్చినట్టు పేర్కొన్నారు. ఇందులోభాగంగానే అదానీ పోర్ట్స్, అదానీ పవర్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, అడికార్ప్ ఎంటర్‌ప్రైజెస్, మైల్‌స్టోన్ ట్రేడ్‌లింక్స్, రెహ్వార్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, గౌతమ్ అదానీ, ఆయన సోదరుడు రాజేశ్ అదానీ, గ్రూప్ సీఎఫ్‌వో జుగేశిందర్ సింగ్‌లపై వచ్చిన ఆరోపణలపై క్లీన్‌చిట్ ఇస్తున్నట్టు సెబీ ఆర్డర్ తెలిపింది. నిధుల దుర్వినియోగం జరగలేదని, తీసుకున్న రుణాలను వడ్డీతోసహా చెల్లించారన్నది. ఇక ఈ కేసుపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు కూడా గతంలోనే ఓ నిపుణుల కమిటీని వేయగా, సదరు ప్యానెల్ సైతం ఎలాంటి అక్రమాలు జరగలేదన్నది తెలిసిందే. కాగా, హిండెన్‌బర్గ్ రిపోర్టుతో స్టాక్ మార్కెట్లలో లిస్టింగైన అదానీ గ్రూప్ సంస్థల మార్కెట్ విలువ 150 బిలియన్ డాలర్లకుపైగా (సుమారు రూ.14 లక్షల కోట్లు) పడిపోయింది. ఇదిలావుంటే హిండెన్‌బర్గ్ రిసెర్చ్‌ను ఈ ఏడాది జనవరిలో మూసివేస్తున్నట్టు దాని యాజమాన్యం, నిర్వాహకులు ప్రకటించినది విదితమే. ముమ్మాటికీ నిరాధారమే : అదానీతనపై, తన గ్రూప్ సంస్థలపై హిండెన్‌బర్గ్ రిసెర్చ్ చేసిన ఆరోపణలు ముమ్మాటికీ నిరాధారమైనవేనని, ముందు నుంచీ తాను ఇదే చెప్తున్నానని అదానీ గ్రూప్ అధిపతి గౌతమ్ అదానీ వ్యాఖ్యానించారు. అయినప్పటికీ అసత్య ప్రచారం జరిగిందన్న ఆయన.. దీనివల్ల అమాయక మదుపరులు నష్టపోయారన్నారు. ఈ క్రమంలోనే 'హిండెన్‌బర్గ్ రిసెర్చ్ మోసపూరిత, కల్పిత నివేదిక ఆధారంగా తప్పుడు కథనాలు, వార్తలు రాసినవారంతా జాతికి క్షమాపణ చెప్పాలి' అని 'ఎక్స్' వేదికగా డిమాండ్ చేశారు. అదానీ గ్రూప్ ఎప్పుడూ చేసేదే సెబీ ఇప్పుడు చెప్పిందని హర్షం వ్యక్తం చేశారు. తాము ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదని మరొక్కసారి అదానీ నొక్కిచెప్పారు

# పసిడి మరింత చౌక.. రూ.600 తగ్గిన పది గ్రాముల ధర



ంగారం కొండ దిగొస్తున్నది. రికార్డుల మీద రికార్డులు బద్దలు కొట్టిన అతి విలువైన లోహాల ధరలు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి. గరిష్ఠ స్థాయికి చేరుకోవడంతో డిమాండ్ భారీగా పడిపోవడంతోపాటు అమెరికా ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను పావు శాతం తగ్గించడంతోపాటు ఈ ఏడాది మరో రెండుసార్లు రేట్లను తగ్గించే అవకాశాలున్నట్టు ఇచ్చిన సంకేతాలు మదుపరులకు రుచించలేదు. న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18 : బంగారం కొండ దిగొస్తున్నది. రికార్డుల మీద రికార్డులు బద్దలు కొట్టిన అతి విలువైన లోహాల ధరలు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి. గరిష్ఠ స్థాయికి చేరుకోవడంతో డిమాండ్ భారీగా పడిపోవడంతోపాటు అమెరికా ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను పావు శాతం తగ్గించడంతోపాటు ఈ ఏడాది మరో రెండుసార్లు రేట్లను తగ్గించే అవకాశాలున్నట్టు ఇచ్చిన సంకేతాలు మదుపరులకు రుచించలేదు. ఫలితంగా అమ్మకాలకు మొగ్గుచూపడంతో బంగారం ధరలు తగ్గాయి. ఢిల్లీ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పుత్తడి ధర రూ.600 దిగి రూ.1,13,200కి తగ్గింది. అంతకుముందు ఇది రూ.1,13,800గా నమోదైంది. అలాగే 99.5 శాతం స్వచ్ఛత కలిగిన గోల్డ్ ధర రూ.500 తగ్గి రూ.1,12,800కి చేరుకున్నది. బంగారంతోపాటు వెండి రూ.300 తగ్గి రూ.1,31,500 గా నమోదైంది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 3,668.33 డాలర్లకు చేరుకోగా, వెండి 41.90 డాలర్ల వద్ద ఉన్నది

# ధరలు తగ్గించిన ఎఫ్ఎంసీజీ సంస్థలు




ఎఫ్ఎంసీజీ కంపెనీలు తమ ఉత్పత్తుల ధరలను తగ్గించాయి. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా సబ్బులు, షాంపో, టూత్‌పేస్ట్, షేవ్ లోషన్స్ మరింత చౌక కానున్నాయి. ఎఫ్ఎంసీజీ కంపెనీలు తమ ఉత్పత్తుల ధరలను తగ్గించాయి. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా సబ్బులు, షాంపో, టూత్‌పేస్ట్, షేవ్ లోషన్స్ మరింత చౌక కానున్నాయి. తగ్గించిన ధరలు వచ్చే సోమవారం నుంచి అమలులోకి రానున్నట్టు ఆయా కంపెనీలు ప్రకటించాయి. వీటిలో పీఅండ్‌జీ, హెచ్‌యూఎల్‌లు ఏకంగా తమ పాత ఉత్పత్తులపై కొత్త ధరలను ముద్రించాయి కూడా. తగ్గించిన ఉత్పత్తుల్లో విక్స్, హెడ్ అండ్ షోల్డర్, ప్యాంటినా, జిల్లెట్, ఓరల్-బీ ఉత్పత్తులపై విధిస్తున్న 12 శాతం జీఎస్టీని 5 శాతానికి తగ్గించిన విషయం తెలిసిందే

# దిగివస్తున్న పసిడి ధరలు.. కొనుగోలుదారులకు బిగ్ రిలీఫ్..!



బంగారం ధరలు కొనుగోలుదారులకు భారీ ఊరటనిస్తున్నాయి. వరుసగా రెండోరోజు ధరలు గణనీయంగా తగ్గాయి. ఇటీవల పసిడి గతంలో ఎన్నడూ లేనివిధంగా పెరుగుతూ సరికొత్త గరిష్టానికి చేరిన విషయం తెలిసింది. తాజాగా బంగారం ధరలు తగ్గుముఖం పడుతుండడంతో అందరూ ఊపిరిపీల్చుకుంటున్నారు. బంగారం ధరలు కొనుగోలుదారులకు భారీ ఊరటనిస్తున్నాయి. వరుసగా రెండోరోజు ధరలు గణనీయంగా తగ్గాయి. ఇటీవల పసిడి గతంలో ఎన్నడూ లేనివిధంగా పెరుగుతూ సరికొత్త గరిష్టానికి చేరిన విషయం తెలిసింది. తాజాగా బంగారం ధరలు తగ్గుముఖం పడుతుండడంతో అందరూ ఊపిరిపీల్చుకుంటున్నారు. దేశ రాజధాని ఢిల్లీ నగరంలో 24 క్యారెట్ల బంగారంపై రూ.600 తగ్గడంతో తులం ధర రూ.1,13,200కి తగ్గిందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వెల్లడించింది. అదే సమయంలో 22 క్యారెట్ల పసిడి రూ.500 తగ్గి తులం రూ.1,12,800కి తగ్గింది. అయితే, అమెరికా ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించిన నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధరలు పతనమయ్యాయి. బుధవారం రాత్రి ఫెడ్ రిజర్వ్ 25 బేసిస్ పాయింట్లు వడ్డీ రేట్లను తగ్గించిన విషయం తెలిసిందే. దాదాపు తొమ్మిది నెలల తర్వాత వడ్డీ రేట్లను తగ్గించడం విశేషం. ఈ క్రమంలో మార్కెట్‌లో బంగారానికి డిమాండ్ తగ్గిందని వ్యాపారులు పేర్కొంటున్నారు. మరో వైపు ఈ ఏడాది చివరి నాటికి మరో రెండుసార్లు వడ్డీ రేట్లను అవకాశం ఉందని అంచనా. ఇదే జరిగితే ధరలు మరింత తగ్గే అవకాశం ఉన్నది. విదేశీ మార్కెట్లో, స్పాట్ గోల్డ్ ఔన్సుకు 0.23 శాతం పెరిగి 3,668.33 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. స్పాట్ వెండి ఔన్సుకు 0.55 శాతం పెరిగి 41.90కి చేరింది. ఇదిలా ఉండగా.. హైదరాబాద్ మార్కెట్‌లో బంగారం ధరల విషయానికి వస్తే.. 24 క్యారెట్ల బంగారం రూ.1,11,170 ఉండగా.. 22 క్యారెట్ల పసిడి రూ.1,01,900 పలుకుతున్నది. ఇక వెండి కిలోకు రూ.1.41లక్షల వద్ద ట్రేడవుతున్నది

# ఆజాద్ మరో యూనిట్ ఆజాద్





ఇంజినీరింగ్ మరో యూనిట్‌ను తెరిచింది. 7,200 చదరపు మీటర్ల విస్తీర్ణంలో హైదరాబాద్‌కు సమీపంలోని తునికిబొల్లారంలో నెలకొల్పిన ఈ యూనిట్‌ను సిమెన్స్ ఎనర్జీ కోసం ప్రత్యేకంగా ప్రారంభించిందిఆజాద్ ఇంజినీరింగ్ మరో యూనిట్‌ను తెరిచింది. 7,200 చదరపు మీటర్ల విస్తీర్ణంలో హైదరాబాద్‌కు సమీపంలోని తునికిబొల్లారంలో నెలకొల్పిన ఈ యూనిట్‌ను సిమెన్స్ ఎనర్జీ కోసం ప్రత్యేకంగా ప్రారంభించింది. ఈ యూనిట్‌లో లీన్‌ను తయారు చేయనున్నట్టు కంపెనీ చైర్మన్, సీఈవో రాకేశ్ చోప్‌దార్ తెలిపారు. ప్రస్తుతం ఈ యూనిట్‌లో 150 మంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తుండగా, ఈ ఏడాది చివరినాటికి ఈ సంఖ్యను 230కి పెంచుకోనున్నట్టు ఆయన ప్రకటించారు.

# క్రెడిట్ కార్డు యూజర్లకు షాక్.. ఆ యాప్స్‌లో ఇక రెంట్ పేమెంట్స్ బంద్..!




క్రెడిట్ కార్డు యూజర్లకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ భారీ షాక్ తగిలింది. భారత్‌లోని ప్రముఖ ఫిన్‌టెక్ కంపెనీలైన ఫోన్‌పే, పేటీఎం, క్రెడ్ సహా పలు యాప్‌లలో క్రెడిట్ కార్డు రెంట్ పేమెంట్స్ సర్వీస్‌ను నిలిపివేశాయి. ఆర్‌బీఐ ఆదేశాల నేపథ్యంలో సర్వీసులను నిలిపివేశాయి. క్రెడిట్ కార్డు యూజర్లకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ భారీ షాక్ తగిలింది. భారత్‌లోని ప్రముఖ ఫిన్‌టెక్ కంపెనీలైన ఫోన్‌పే, పేటీఎం, క్రెడ్ సహా పలు యాప్‌లలో క్రెడిట్ కార్డు రెంట్ పేమెంట్స్ సర్వీస్‌ను నిలిపివేశాయి. ఆర్‌బీఐ ఆదేశాల నేపథ్యంలో సర్వీసులను నిలిపివేశాయి. సెప్టెంబర్ 15న అగ్రిగేటర్‌పేమెంట్‌గేట్ వేమార్గదర్శకాల మేరకు ఆయా కంపెనీలు ఈ నిర్ణయం తీసుకున్నది. ఆయా నిబంధనలు ఆర్‌బీఐ కఠినతరం చేసింది. ఆయా సంస్థలతో నేరుగా సంబంధంలేనిసంస్థలకు చెల్లింపులనుసులభతరంచేయ కూడదంటూ మార్గదర్శకాల్లో ఆర్‌బీఐ ఆదేశాలు జారీ చేసింది. కేవైసీ వెరిఫికేషన్ పూర్తయిన మర్చంట్స్‌కు మాత్రమే చెల్లింపుల ప్రాసెస్ చేయాలని మార్గదర్శకాల్లో పేర్కొంది. రెంట్ పేమెంట్స్ విషయంలో ఎవరూ రిజిస్టర్డ్ వ్యాపారులు కాకపోవడంతో ఆయా కంపెనీలు రెంట్‌పేమెంట్స్‌ను నిలిపివేయాల్సిన పరిస్థితి ఎదురైంది. వాస్తవానికి చాలామంది క్రెడిట్ కార్డు యూజర్లు రెంట్ ఆప్షన్‌తో డబ్బులను ఖాతాలకు మళ్లించి వాడుకునే విషయం తెలిసిందే. దాంతో వారందరికీ ఈ నిర్ణయంతో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. వాస్తవానికి ఫిట్‌టెక్ కంపెనీలు అందిస్తున్న రెంట్ సేవలను ఉపయోగించుకొని చాలామంది డబ్బులను బ్యాంకులకు మళ్లిస్తున్నట్లుగా ఇప్పటికే చాలా బ్యాంకులు గుర్తించాయి. ఈ క్రమంలోనే హెచ్‌డీఎఫ్‌సీ జూన్ 26న క్రెడిట్ కార్డ్ కస్టమర్లకు పంపిన ఈ మెయిల్‌లో ఫిన్‌టెక్ యాప్‌ల ద్వారా క్రెడిట్ కార్డులను ఉపయోగించి చేసే అద్దె చెల్లింపులపై ప్రతి లావాదేవీకి రూ.3వేల నుంచి ఒకశాతం వరకు రుసుమును విధించనున్నట్లు తెలిపింది. అంతకుముందు ఐసీఐసీఐ బ్యాంక్, ఎస్‌బీఐ రెంట్ పేమెంట్స్‌పై రివార్డ్ పాయింట్లను నిలిపివేశాయి. మార్చి 2024 నుంచి ఫోన్‌పే, పేటీఎం, మొబిక్విక్, ఫ్రీచార్జ్, అమెజాన్ పే వంటి ఫిన్‌టెక్ కంపెనీలు క్రెడిట్‌కార్డుల ద్వారా అద్దె చెల్లింపుల స్వీకరణను నిలిపివేశాయి. అయితే, కొన్ని వినియోగదారులకు మరిన్ని కేవైసీని చేయడంతో తిరిగి రెంట్ పేమెంట్ చేసే అవకాశం కల్పించాయి. క్రెడిట్ కార్డులను ఉపయోగించి భారీగా అద్దె చెల్లింపులు చేస్తుండడంతో ఆర్‌బీఐ ఈ ఆదేశాలు జారీ చేసింది. ఆర్‌బీఐ ఆదేశాలతో ఇకపై ఆయా యాప్‌లను ఉపయోగించి రెంట్ పేమెంట్స్ అవకాశం ఉండదు. ఈ క్రమంలో క్రెడిట్ కార్డు వినియోగదారులు తీవ్ర ఇబ్బందులుపడే అవకాశం ఉంది. ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాల్సిన పరిస్థితి ఎదురైంది

# ఆర్థిక క్రమశిక్షణతోనే దేశాభివృద్ధి దేశ ఆర్థిక వ్యవస్థ క్షేమంగా ఉండాలన్నా,




వృద్ధిపథంలో దూసుకుపోవాలన్నా ఆర్థిక క్రమశిక్షణ చాలా ముఖ్యమని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్ సంజయ్ మల్హోత్రా నొక్కిచెప్పారు. గురువారం ఇక్కడ జరిగిన రాష్ట్ర ఆర్థిక కార్యదర్శుల 35వ సమావేశానికి మల్హోత్రా హాజరయ్యారు. రాష్ట్రాలు అడ్డగోలు ఖర్చులు చేయవద్దుఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రాముంబై, సెప్టెంబర్ 18 : దేశ ఆర్థిక వ్యవస్థ క్షేమంగా ఉండాలన్నా, వృద్ధిపథంలో దూసుకుపోవాలన్నా ఆర్థిక క్రమశిక్షణ చాలా ముఖ్యమని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్ సంజయ్ మల్హోత్రా నొక్కిచెప్పారు. గురువారం ఇక్కడ జరిగిన రాష్ట్ర ఆర్థిక కార్యదర్శుల 35వ సమావేశానికి మల్హోత్రా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రాలు అడ్డగోలు ఖర్చులు చేయవద్దని, అర్థవంతమైన వ్యయాలకు ప్రాధాన్యం ఇవ్వడంపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందని సూచించారు. అలాగే బడ్జెటేతర రుణాలపట్ల జాగ్రత్త వహించాలని కూడా చెప్పినట్టు ఓ ప్రకటనలో ఆర్బీఐ తెలిపింది. కరెన్సీ మేనేజ్‌మెంట్, ఫైనాన్షియల్ ఇంక్లూజన్, యూనిఫైడ్ లెండింగ్ ఇంటర్‌ఫేస్ అంశాల్లో ఆర్బీఐ, రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన సహకారం, సమన్వయం ఉండాలనీ మల్హోత్రా చెప్పారు. ఈ కార్యక్రమానికి దేశంలోని 28 రాష్ట్రాలు, 2 కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన ఆర్థిక కార్యదర్శులు, కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖలోని వ్యయ విభాగం కార్యదర్శి, ఇతర ఉన్నతాధికారులు, కాగ్, సీజీఏ హాజరయ్యారు

# గోరంతకు కొండంత దీరాలు..
# కాంగ్రెస్ తెచ్చిన పెట్టుబడులు రూ.18,600 కోట్లే!


**రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామని సర్కారు గొప్పలు**

**రాష్ట్రంలో గత 20 నెలల్లో 2,900 పరిశ్రమలకే అనుమతి**

**మూడింటా రెండొంతులు సూక్ష్మ పరిశ్రమలే**

**కార్యరూపం దాల్చని ఎంవోయూలు**


**సగానికి కొత్త పరిశ్రమల స్థాపన**



రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన కుంటుబడింది. గతంతో పోల్చుకుంటే సగానికి పడిపోయింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గత 20 నెలల్లో టీజీ ఐపాస్ ద్వారా కేవలం 2,900 పరిశ్రమలకు మాత్రమే అనుమతులు మంజూరయ్యాయి. వాటి ద్వారా వచ్చిన పెట్టుబడులు రూ.18,600 కోట్లు మాత్రమే. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చెప్తున్న రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులు కేవలం కాగితాల (ఎంవోయూల)కే పరిమితమయ్యాయి. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన కుంటుబడింది. గతంతో పోల్చుకుంటే సగానికి పడిపోయింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గత 20 నెలల్లో టీజీ ఐపాస్ ద్వారా కేవలం 2,900 పరిశ్రమలకు మాత్రమే అనుమతులు మంజూరయ్యాయి. వాటి ద్వారా వచ్చిన పెట్టుబడులు రూ.18,600 కోట్లు మాత్రమే. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చెప్తున్న రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులు కేవలం కాగితాల (ఎంవోయూల)కే పరిమితమయ్యాయి. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు సింగిల్ విండో విధానంలో సులభంగా అనుమతులు జారీ చేసేందుకు 2015లో బీఆర్‌ఎస్ ప్రభుత్వం తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ప్రాజెక్ట్ అప్రూవల్ అండ్ సెల్ఫ్ సర్టిఫికేషన్ సిస్టం (టీజీ ఐపాస్) పేరుతో సరికొత్త చట్టాన్ని ప్రవేశపెట్టిన విషయం విదితమే. ఆన్‌లైన్‌లో ఒకే దరఖాస్తుతో నిర్ణీత గడువులోగా అన్ని రకాల అనుమతులు మంజూరు కావడమే ఈ విధానం ప్రత్యేకత. విప్లవాత్మకమైన ఈ విధానం అమల్లోకి వచ్చాక రాష్ట్రంలో ఒక్కసారిగా పెట్టుబడులు ఊపందుకున్నాయి. 2014-15 నుంచి ఇప్పటివరకు మొత్తం 28,078 పరిశ్రమలకు అనుమతులు మంజూరయ్యాయి. వాటి ద్వారా రూ.3.03 లక్షల కోట్లకుపైగా పెట్టుబడులు, 19 లక్షల పైచిలుకు ఉద్యోగావకాశాలు వచ్చాయి. బీఆర్‌ఎస్ హయాంలో సంఖ్య పరిశ్రమలకు, 2025-26లో ఇప్పటివరకు 915 పరిశ్రమలకు మాత్రమే అనుమతులు మంజూరయ్యాయి. కాంగ్రెస్ హయాంలో వచ్చిన 2,900 పరిశ్రమల్లో సూక్ష్మ పరిశ్రమలే 1,900లకుపైగా ఉన్నాయి. గత 20 నెలల్లో దావోస్, జపాన్, అమెరికా పర్యటనల సందర్భంగా దాదాపు రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించినట్టు ప్రభుత్వ పెద్దలు గొప్పలు చెప్తున్నప్పటికీ అవేవీ కార్యరూపం దాల్చలేదు. దీన్నిబట్టి రాష్ట్రంలో పారిశ్రామిక రంగం ఎంత అధ్వానంగా ఉన్నదో అర్థం చేసుకోవచ్చు. బీఆర్‌ఎస్ హయాంలో పెట్టుబడుల వెల్లువబీఆర్‌ఎస్ హయాంలో టీజీ ఐపాస్‌ను ప్రవేశపెట్టాక తొలి రెండేండ్లు మినహా ప్రతి సంవత్సరం 2,700కుపైగా అనుమతులు మంజూరయ్యాయి. 2019-20 నుంచి 2022-23 వరకు ఏటా 3 వేలకుపైగా పరిశ్రమలకు అనుమతులిచ్చారు. 2021-22లో రికార్డు స్థాయిలో ఏకంగా 4 వేలకుపైగా పరిశ్రమలకు అనుమతులు జారీ అయ్యాయి. ముఖ్యంగా కొవిడ్ సంక్షోభ సమయంలోనూ రాష్ట్రానికి పెట్టుబడుల వరద ఆగలేదు. అలా ఇప్పటివరకు రాష్ట్రానికి వచ్చిన మొత్తం రూ.3.03 లక్షల కోట్ల పెట్టుబడుల్లో రూ.18,600 కోట్లు మినహా మిగిలినవన్నీ బీఆర్‌ఎస్ హయాంలో వచ్చినవే. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పారిశ్రామిక రంగం శరవేగంగా పరుగులు పెట్టిందనడానికి ఇదే నిదర్శనం

# బోల్డ్ షోటో షూట్‌తో పిచ్చెక్కిస్తున్న దిశా పటాని






# బడ్జెట్ విషయంలో ఎన్నో కష్టాలు పడ్డాను

తమిళ నటుడు విజయ్ ఆంటోని "భద్రకాళి' సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. రీసెంట్‌గా మార్గాన్ సినిమాతో మెప్పించిన ఆయన మరోసారి సత్తా చాటేందుకు బలమైన కథతో రానున్నారు. 'అరువి' ఫేమ్ అరుణ్ ప్రభు దర్శకత్వంలో విజయ్ ఆంటోని హీరోగా, తృప్తి రవీంద్ర, రియా హీరోయిన్లుగా నటించిన చిత్రం 'భద్రకాళి'. విజయ్ ఆంటోని ఫిల్మ్ కార్పొరేషన్, మీరా విజయ్ ఆంటోని సమర్పణలో రామాంజనేయులు జవ్వాజీ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 19న రిలీజ్ కానుంది. తెలుగులో సురేశ్‌బాబు విడుదల చేయనున్నారు. ఈ క్రమంలో పలు విషయాలను విజయ్ ఆంటోని పంచుకున్నారు. 25వ సినిమాగా భ్రదకాళి రానుంది. నంబర్ మాత్రమే మారింది. కానీ, నేను ప్రతి సినిమాకు ఒకే విధంగా పనిచేశాను. అయితే, ఈ సినిమాకు నిర్మాతకు నా కెరీర్‌లోనే అత్యధిక బడ్జెట్‌తో నిర్మించాను. ఈ క్రమంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నాను. ఒక నిర్మాతగా ఈ మూవీ కోసం చాలా ఇబ్బందులు పడ్డాను. నా వెనకాల ఎవ్వరూ లేరు. ప్రతి రూపాయి నేను మాత్రమే ఖర్చు పెట్టాలి. సుమారు 15 నెలల పాటు ఎంతగానో శ్రమించాను. సినిమా విడుదలకు సంబంధించిన వ్యాపార లావాదేవీలు, వడ్డీలు వంటి విషయాలను చూసుకునే క్రమంలో కొన్ని ఒత్తిళ్లు వచ్చాయి. కానీ, వాటిని అధిగమించి సినిమా కోసం పనిచేశాను. అయితే నిర్మాత సురేశ్‌బాబుతో మంచి స్నేహం ఉంది. మార్గన్ మూవీని తెలుగులో ఆయనే విడుదల చేశారు. మరోసారి వారితో కలిసి ప్రయాణం చేస్తున్నాను. సుమారు 300కు పైగా థియేటర్స్‌లో భద్రకాళి విడుదల చేస్తున్నారు. అని ఆయన అన్నారు.

# పవన్ కల్యాణ్ ఓజీ.. ట్రైలర్ రిలీజ్ ఎప్పుడంటే?

పవన్ కల్యాణ్ హీరోగా వస్తోన్న తాజా చిత్రం ఓజీ. ఈ మూవీకి సుజిత్ దర్శకత్వం వహించారు. ముంబై బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కించిన ఈ చిత్రం థియేటర్లలో సందడి చేసేందుకు రెడీ అయిపోయింది. ఈ నేపథ్యంలోనే మేకర్స్ ప్రమోషన్స్ ప్రారంభించారు. తాజాగా ట్రైలర్ రిలీజ్ డేట్‌ను రివీల్ చేశారు. ఓజీ ట్రైలర్‌ను సెప్టెంబర్ 21న ఉదయం 10 గంటల 8 నిమిషాలకు విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఓజీ పోస్టర్‌ను ట్విటర్‌లో పోస్ట్ చేశారు. కాగా 1980-90లో ముంబై బ్యాక్ డ్రాప్‌లో గ్యాంగ్‌స్టర్ నేపథ్యంలో ఈ మూవీని తెరకెక్కించారు. ఈ చిత్రంలో ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా కనిపించనుంది. బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ విలన్ పాత్రలో నటించారు. ఈ సినిమాను డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో డీవీవీ దానయ్య నిర్మిచారు. ఈ చిత్రానికి ఎస్ఎస్ తమన్ సంగీతమందించారు.

భారీగా టికెట్ ధరల పెంపు..

పవన్ కళ్యాణ్ హీరోగా వస్తోన్న ఓజీ సినిమా టికెట్ ధరలను భారీగా పెంచేశారు. ఏపీలో ఏకంగా బెనిఫిట్ షో టికెట్ ధరలను రూ.1000 రూపాయలు వసూలు చేసుకునేందుకు అనుమతులిచ్చారు. అర్ధరాత్రి ఒంటిగంటకు బెనిఫిట్ షోలు ప్రదర్శించుకోవచ్చని ఆదేశాలు జారీ చేశారు. సింగిల్ స్క్రీన్ థియేటర్లలో ఒక్కో టికెట్‌పై రూ.125 పెంచుకునేందుకు వెసులుబాటు కల్పించారు. మల్టీప్లెక్స్‌ల్లో ఒక్కో టికెట్‌పై రూ.150 పెంపునకు అనుమతులు జారీ చేశారు. సినిమా రిలీజైన రోజు నుంచి పది రోజుల పాటు ఈ టికెట్ ధరలను పెంచుకోవచ్చని ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. గతంలో లేని బెనిఫిట్ షోలకు ఇప్పుడు అనుమతులు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. పవన్ కల్యాణ్ సినిమా కావడంతోనే బెనిఫిట్ షోలకు పర్మిషన్ ఇచ్చినట్లు తెలుస్తోంది.




# 'కల్కి 2' నుంచి తప్పుకున్న దీపికా పదుకొనే.. అధికారికంగా ప్రకటించిన చిత్రబృందం

టాలీవుడ్ నుంచి రాబోయే ప్రెస్టిజీయస్ ప్రాజెక్టలలో కల్కి 2 ఒకటి. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం కల్కి సినిమాకు సీక్వెల్‌గా ఈ చిత్రం రాబోతుంది. ప్రభాస్ ఈ చిత్రంలో కథానాయకుడిగా నటించగా.. దీపికా పదుకొనే, దిశా పటాని కథానాయికలుగా నటించారు. కమల్ హాసన్ విలన్‌గా నటించగా.. అమితాబ్ బచ్చన్, దుల్కర్ సల్మాన్, శోభన తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటించారు. వైజయంతీ మూవీస్ బ్యానర్ ఈ సినిమాను నిర్మించింది. అయితే ఈ సినిమాకు పార్ట్ 2 త్వరలోనే సెట్స్ మీదకు వెళ్లనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఒక షాకింగ్ న్యూస్‌ను చిత్రబృందం వెల్లడించింది. ఈ ప్రాజెక్ట్ నుంచి బాలీవుడ్ నటి దీపికా పదుకొనే తప్పుకున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా వెల్లడించింది. కల్కి 2 సినిమాలో దీపికా పదుకొనే భాగం అవ్వట్లేదని అధికారికంగా ప్రకటిస్తున్నాం. చాలా విషయాల్లో పరిశీలించిన తర్వాత తమ పార్ట్‌నర్‌షిప్ నుంచి విడిపోవాలని నిర్ణయించుకున్నాం. పార్ట్1 సినిమా చేయడానికి చాలా దూరం ప్రయాణించినప్పటికీ మా మధ్య భాగస్వామ్యం కుదరలేదు. కల్కి వంటి సినిమాలకు నిబద్ధత చాలా అవసరం. ఆమె భవిష్యత్‌లో మరెన్నో సినిమాలు చేయాలని మేము శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము అంటూ వైజయంతీ మూవీస్ రాసుకొచ్చింది.






# ఉపేంద్రకి బర్త్‌డే విషెస్ తెలిపిన 'ఆంధ్రా కింగ్ తాలూకా' టీమ్

యువ కథానాయకుడు రామ్ పోతినేని హీరోగా మహేశ్‌బాబు.పి దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'ఆంధ్రా కింగ్ తాలూకా' ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తుంది. భాగ్యశ్రీ భోర్సే కథానాయికగా నటిస్తుంది. అయితే ఈ సినిమాలో కన్నడ సూపర్‌స్టార్ ఉపేంద్ర ముఖ్యపాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. నేడు ఆయన బర్త్‌డే సందర్భంగా ఉపేంద్రకి బర్త్‌డే విషెస్ తెలుపుతూ.. 'ఆంధ్రా కింగ్ తాలూకా' నుంచి కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ చిత్రంలో ఉపేంద్ర తన నిజ జీవితానికి తగ్గట్టే సూపర్‌స్టార్‌గా, ఆంధ్ర కింగ్ సూర్యకుమార్ పాత్రలో నటిస్తున్నారు. ఆయన అభిమానిగా రామ్ పోతినేని కనిపించనున్నారు. రావు రమేశ్, మురళీశర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వీటీవీ గణేశ్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలో నటిస్తుండగా.. వివేక్ %-% మెర్విన్ సంయుక్తంగా సంగీతం అందిస్తున్నారు.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332